
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 20, జూలై 2025 | 16 పేజీలు



హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : కాజీపేట రైల్ కోచ్ ఫ్యాక్టరీలో జరుగుతున్న పనులను పరిశీలించిన కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డి పాటు బీజేపీ రాష్ట అధ్యక్షులు రామచందర్ రావు పరిశీలించారు.కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పర్యవేక్షణ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతువరంగల్ జిల్లా ప్రజల తరఫున, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున, ప్రధాని నరేంద్ర మోదీ గారికి, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.సుమారు 40 ఏళ్లుగా వరంగల్ జిల్లాలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్ గా ఉంది అన్నారు.

# రైల్వే కోచ్ ఫ్యాక్టరీ





# 40 ఏండ్ల కల...

పీవీ కాలంలో మొదలై మోడీ కాలంలో పూర్తి...

3వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి.. పరోక్షంగా వేలాది మందికి..

తెలంగాణాలో మొత్తం 40 రైల్వే స్టేషన్‌ల అభివృద్ధి

2 లో..

మహిళలను కోటీశ్వరులుగా చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం

2 లో..

రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, నూతన రేషన్ కార్డులు, వివోఏలకు స్టీల్ బ్యాంకు కిట్ల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ బ్యూరో.ప్రభాత వార్త : నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని శ్రీ ఫంక్షన్ హాలులో నూతన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు, వివోఏలకు స్టీల్ బ్యాంక్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.



16వ పేజీలో...

## సమ్మక్క సారలమ్మ ఆలయ ఆధునీకరణ పనులపై మంత్రి సీతక్క సమీక్ష.

# కల్తీ.. కల్తీ...

కోల్‌బెల్ట్ ప్రాంతంలో కల్తీ తినుబండారాలు

విచ్చల విడిగా హోటల్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లు, రెస్టారెంట్‌లు

నిబంధనలు బేఖాతరు...అడ్రస్ లేని ఫుడ్ సేఫ్టీ అధికారులు

అనారోగ్యంను కొని తెచ్చుకుంటున్న జనం

వివరాలు 14 లో..



# రైల్వేకోచ్ ఫ్యాక్టరీ 40 ఏండ్ల కల...

## పీవీ కాలంలో మొదలై మోడీ కాలంలో పూర్తి...

## 3వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి..

## పరోక్షంగా వేలాది మందికి..

## తెలంగాణాలో మొత్తం 40రైల్వే స్టేషన్‌ల అభివృద్ధి

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త



కాజీపేట రైల్ కోచ్ ఫ్యాక్టరీలో జరుగుతున్న పనులను పరిశీలించిన కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డి పాటు బీజేపీ రాష్ట అధ్యక్షులు రామచందర్ రావు పరిశీలించారు.కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పర్యవేక్షణ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాదుతువరంగల్ జిల్లా ప్రజల తరఫున, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున, ప్రధాని నరేంద్ర మోదీ గారికి, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.సుమారు 40 ఏళ్లుగా వరంగల్ జిల్లాలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్ గా ఉంది అన్నారు.ఎప్పుడో పీవీ కాలంలో అడిగితే ఇప్పుడు మోడీ ప్రభుత్వం లో పూర్తి కావస్తుంది అన్నారు. కాజీపేట రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులను పర్యవేక్షి ంచేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారు విచ్చేశారు సంతోషం అని అన్నారు. మాజీ ప్రధాని పీవీ కూడా ఈ కోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నాలు జరిగాయి ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత, కాజీపేటలో రైల్వే ఇంజన్లు, కోచ్‌లు, వ్యాగన్లు తయారీకి పరిశ్రమ ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని తీసుకుని, మంజూరు చేశారు. అనంతరం ప్రధాని మోదీ స్వయంగా ఇక్కడికి వచ్చి భూమిపూజ చేశారు అని అన్నారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 3 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు, అలాగే పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తాయి అని అన్నారు. నరేంద్ర మోదీ గారు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తారనడానికి ఇది మరో సాక్ష ్యం అని తెలంగాణలో మొత్తం 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతోంది. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కూడా అందులో భాగమే అన్నారు వరంగల్‌లో రింగ్‌రోడ్‌లో 50 శాతం పనులను కేంద్ర ప్రభుత్వం పూర్తిచేసింది. టెక్స్‌టైల్ ఇండస్ట్రీని మంజూరు చేసింది. వెయ్యి స్తంభాల గుడిలో మంటపాన్ని పునరుద్ధరించడం జరిగింది. అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. ముఖ్యంగా వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ అవసరం ఎంతో ఉందని నేను గత బీఆర్ఎస్ పాలన సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు అనేకసార్లు లిఖితపూర్వకంగా విన్నవించాను ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఇదే విషయంపై విన్నవించాను ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని సేకరించి సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీకి అప్పగిస్తే, వరంగల్ ప్రజలకు విమాన రాకపోకల సౌకర్యం కలుగుతుంది ప్రధాని మోదీ గతెలంగాణకు ఏం ఇచ్చారు? బిజెపి ఏం తెచ్చింది? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అలాంటి వారు తమ కళ్లు తెరిచి చూడాలి, చెవులుంటే వినాలి. మోదీ గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా చూడాలని నేను కోరుతున్నానుఅని అన్నారు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారు స్వయంగా కాజీపేటకు వచ్చి రైల్వే మాన్యుఫాక్చరింగ్ పనులను పర్యవేక్షి ంచడం.. ఆయన రైల్వేల అభివృద్ధిపై చూపుతున్న నిబద్ధతకు నిదర్శనం. వందేభారత్ రైళ్లు, రైల్వేస్టేషన్ల అభివృద్ధి, రైల్వేల విస్తరణ.. వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో అశ్వినీ వైష్ణవ్ గారు తెలంగాణ రైల్వేల ముఖచిత్రాన్ని మారుస్తున్నారు. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాదుత నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కాజీపేటలో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణం జరుగుతోంది అని అన్నారు రైల్వే కోచ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీ అనేక సంవత్సరాలుగా ప్రజల కలగా ఉంది. ఆ కలను సాకారం చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిదే రూ. 500 కోట్లతో ఈ పరిశ్రమ ఏర్పాటు జరుగుతోంది. 2026 నాటికి ఈ యూనిట్‌లో మాన్యుఫ్యాక్చరింగ్ ప్రారంభమవుతుంది అన్నారు. కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఒక మెగా ఫ్యాక్టరీగా రూపుదిద్దుకుంటోంది. ఇక్కడ రైల్వే కోచ్‌లు, ఇంజిన్లతో పాటు మెట్రో రైళ్ల తయారీ, డిజైన్ పనులు కూడా జరుగుతాయి. బహుళ రకాల రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ కార్యకలాపాలు ఇక్కడ నిర్వహించబడుతాయి ఈ ప్రాజెక్టు పురోగతిపై చాలా సంతోషంగా ఉన్నాను.

# మహిళలు ఆర్థికంగా పరిపూర్ణత సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

-ఎంపి కడియం కావ్య.. -మహిళల భాగస్వామ్యంతో 32 కోట్ల వ్యయంతో మహిళా డెయిరి ఏర్పాటు

సంగెం, జులై 19, ప్రభాతవార్త మహిళలు ఆర్థికంగా పరిపూర్ణత సాధించాలన్నదే ప్రభుత్వ ద్యేయమని వరంగల్ జిల్లా ఎంపి కడియం కావ్య అన్నారు. వరంగల్ జిల్లా ఎంపి నిధుల నుండి మంజూరి అయిన 18లక్షల నిధుల్లో భాగంగా గీసుగొండ మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనం చుట్టు పదిలక్షల వ్యయంతో నిర్మిస్తున్న ప్రహారి గోడ, అదేవిదిగా, సంగెం మండల కేంద్రంలోని 8లక్షల వ్యయంతో శాంతి మండల మహిళా సమైఖ్య భవనంపై అదనపు అంతస్తుల గదుల నిర్మాణాలకు ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎంపి కావ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మహిళా ఆర్థికంగా పరిపూర్ణత సాధిస్తూ తాను తన కాళ్ల మీద నిలబడి తన కుటుంబాన్ని పోషించుకుంటూ సంఘంలోనూ, సమాజంలోనూ గౌరవ ప్రదంగా జీవనం గడుపుతారని మహిళలు కేవలం వంటింట్లో పిల్లి కాకుండా పురుషులతో సమానంగా పులిలాగా బ్రతకాలని అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించాలనే నేపథ్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడానికి కట్టుబడి ఉందని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృడ సంఖల్పంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మహిళను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా సంఘంలోనూ, సమాజంలోనూ గౌరవ ప్రదంగా జీవనం గుడపాలని ఆయన అన్నారు. పరకాల నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ద్యేయంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మహిళా డెయిరి ప్రతి మండలంలో ఏర్పాటు చేయబోతున్నామని దీని కోసం 32 కోట్ల రూపాయలతో మహిళా భాగస్వామ్యంతోనూ మహిళా డెయిరిని ఏర్పాటు గావిస్తున్నామని ఆయన తెలిపారు. సంగెం మండల మహిళా సమాఖ్యకు ఇటీవల బస్సును కొనుగోలు చేయడం ద్వారా నెలకు 70వేల రూపాయలు ఆదాయం వస్తుందని, మహిళా సంఘాలకు ఇచ్చిన ప్రతి హామిని నిలబెట్టుకుంటున్నామని రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నా కూడా ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతున్నామని రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇతస్తుందని ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బడుగు, బలహీన వర్గాలకు చెందిన నివాస యూనిట్లకు 200 యూనిట్ల విద్యుత్ ఉచిత సరఫరా, రైతు భరోసా, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో దోపిడి చేసిందని నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము నిర్ధిష్టమైన హామీలతో సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ వారి శ్రేయస్సు కోసం ఎలాంటి దోపిడి లేకుండా అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద, జిల్లా డిఆర్‌డిఎ పీడీ కౌసల్యదేవి, ఎంపిడివోలు రవీందర్, తహసీల్దార్లు రాజ్‌కుమార్, రియాజోద్దిన్, సంగెం మండల సమాఖ్య అధ్యక్షురాలు ఉమాదేవి, పరకాల నియోజకవర్గ అధికార పార్టీ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు జనగాం రమేష్, చొల్లేటి మాధవరెడ్డి, మాజీ ఎంపిపిలు కందకట్ల కళావతి, బీమగాని సౌజన్య, సంగెం మండల శాంతి మండల సమాఖ్య ఏపిఎం కిషన్, కాంగ్రెస్ మహిళా నాయకురాల్లు అప్పాల కవిత, కరుజుగుత్త రమ, జిల్లా నాయకులు అడ్వకేట్ శ్రీనివాస్‌రెడ్డి, కొండేటి కొమురారెడ్డి, కందకట్ల నరహరి, పులి సాంబయ్యగౌడ్, తదితర మహిళా నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, నూతన రేషన్ కార్డులు,

వివోఏలకు స్టీల్ బ్యాంకు కిట్ల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ బ్యూరో.ప్రభాత వార్త.



నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని శ్రీ ఫంక్షన్ హాలులో నూతన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ లక్షి ్మ షాదీ ముబారక్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు, వివోఏలకు స్టీల్ బ్యాంక్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పర్యావరణానికి, మానవాళికి ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరంగా మారిందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడలో స్టీల్ బ్యాంకు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించామని అన్నారు. మహిళా సంఘాలు స్టీల్ బ్యాంకు బాధ్యతలను నిర్వర్తిస్తారని, గ్రామాలలో స్టీల్ బ్యాంక్ నిర్వహణకు వారే బాధ్యులని పేర్కొన్నారు. గ్రామాలలో ఏ కార్యము జరిగిన వీటిని వినియోగించుకునేలా వివోఏలు కృషి చేయాలన్నారు. మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్న కాలుష్యాల్లో ప్లాస్టిక్ ఒకటని, ప్లాస్టిక్ వాడకంతో ఆరోగ్యానికి హానికరంగా, విషంగా మారుతుందన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా అందరూ కూడా స్టీల్ వస్తువులనే వినియోగించాలని సూచించారు. ఫంక్షన్స్ లో ప్లాస్టిక్ ప్లేట్ల స్థానంలో స్టీల్ లేదంటే మోదుగు ఆకు విస్తర్లను వాడాలన్నారు. ప్లాస్టిక్ ను వాడొద్దు అని కోరారు. నియోజకవర్గంలో 340 హోటల్స్ ఉండగా వాటికి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉన్న 49 హోటళ్లకు 100 స్టీల్ ప్లేట్లు, గ్లాసుల చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని తన తండ్రి పేరిట స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసి వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గత పదేళ్లలో పేదలకు ఇల్లు రాలేదని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అర్హుల జాబితాను రూపొందించి ఇస్తే తాను వారికి ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా 400 నుంచి 600 స్క్వేర్ ఫీట్ల వరకే ఇల్లు నిర్మాణం చేసుకోవాలన్నారు. ఎక్కువ విస్తీర్ణం లో ఇల్లు కట్టుకొని ఇబ్బందులు పడొద్దని కోరారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమచేసినట్లు తెలిపారు. నివాస గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. మహిళా సంఘాల పేర్లతో బస్సులు ఇవ్వనున్నామని, వాటికీ ఓనర్లుగా మహిళా సంఘాలనే చేయబోతున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. నిధులు లేకున్నా ప్రజా సంక్షేమ పట్ల చిత్తశుద్ధితో పథకాలను అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. భీమదేవరపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తన తండ్రి గారి పేరిట స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక రోగాల బారిన పడతారని, వివోఏలకు స్టీల్ బ్యాంకు ద్వారా స్టిల్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు, మహిళలకు స్టీల్ బ్యాంక్ కిట్లను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పంపిణీ చేశారు. అంతకుముందు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తకొండ లోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నారాయణగిరి నుండి కొత్తకొండ వరకు రోడ్డు విస్తరణ పనులను ఎర్రబెల్లి గ్రామం వద్ద నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ములుకనూరులోని రైతు వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి ప్రారంభించారు. ఇక్కడ ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మొక్కలు నాటారు. తెలంగాణ మోడల్ స్కూల్ ను మంత్రి, కలెక్టర్ లు సందర్శించి ఇక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతుల కల్పనకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ముల్కనూరు నుండి కొత్తపల్లి వరకు నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులను మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిఆర్డివో మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఇతర అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

*మహదేవపూర్, జూలై 19, (ప్రభాతవార్త)*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ బాలికల జెడ్పీ హైస్కూల్ (గర్ల్స్) లో శానిటరీ వెండింగ్ మెషిన్ మరియు ఇన్సినరేటర్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఏర్పాటు చేపించారు. బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని సబ్ కలెక్టర్ తెలిపారు. విద్యార్థినుల అవసరాలను గుర్తించి, వారికి శుభ్రమైన మరియు సురక్షి తమైన వాతావరణం కల్పించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని తెలిపారు. విద్యార్థినుల ఆరోగ్యం మరియు శుభ్రతకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## హత్యయత్నం కేసులో నిందితుడికి జ్యూడిషల్ రిమాండ్

*కాటారం, జూలై 19, (ప్రభాతవార్త)*

సుందరాజ్ పేట కొత్తపల్లి గ్రామానికి చెందిన నిందితుడు తోటపల్లి వెంకటరెడ్డి భూ తగాదాల విషయంలో తన స్వంత తమ్ముడు అయిన దేవేందర్ పై గొడ్డలితో దాడి చేయగా, బాధితుడు దేవేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితుడు వెంకటరెడ్డిని శనివారం అరెస్ట్ చేసి జ్యూడిషల్ రిమాండ్ కి తరలించినట్టుగా కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ మాట్లాడుతూ..మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన భూతగాదాల విషయంలో దాడులకు పాల్పడిన చట్ట పరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.

## రేబిస్ వ్యాధితో గేదె మృతి

*మల్లార్ రావు, జూలై 19, (ప్రభాత వార్త)*




మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన కోట రాజసమ్మయ్య గేదె రేబిస్ వ్యాధి లక్షణాలతో గ్రామంలోని పలువురు వ్యక్తులను, పిల్లలను మరియు పశువులను గాయపరిచిన గేదె శనివారం మరణించడం జరిగిందని పశు వైద్య అధికారి సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు గేదె వలన గాయపడిన మనుషులు మరియు దాని పాలు తాగిన వ్యక్తులు రేపు తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాల్సిందిగా పశు వైద్యాధికారి సూచించారు. అదేవిధంగా గేద వలన గాయపడిన పశువులకు ముందు జాగ్రత్తగా రేబిస్ వాక్సిన్ తెప్పించి వేయడం జరుగుతుందని తెలిపారు. పశువుల కాపరులు , గొర్ల కాపరులు ధబ్బగట్టు చిన్న చెరువు పరిసర ప్రాంతాలలో పశువులను మేపకూడదని ఆయన సూచించారు.

## లారీ డీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

*కాటారం, జూలై 19, (ప్రభాతవార్త)*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని జిన్నింగ్ మిల్ సమీపంలో లారీ ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో వాహనదారునికి తీవ్ర గాయాలయ్యాయి. నిజామాబాద్ నుంచి వస్తున్న లారీ కాటారం వైపు నుండి శంకరంపల్లికి వెళ్తున్న ద్విచక్ర వాహనదారునికి డీకోనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

## లారీ ప్రమాదంలో కాళ్లు కోల్పోయిన బాధితునికి న్యాయం చేయాలి

*కాటారం, జూలై 19, (ప్రభాతవార్త)*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దనవాడ గ్రామ పంచాయితీ పరిధిలో పత్తి మిల్లు వద్ద ఇసుక లారీ బై కును ఢీ కొట్టడంతో పోత రమేష్ తీవ్ర గాయాలతో ఉండగ స్థానికులు ఆసుపత్రి తరలించారు. అతని రెండు కాళ్ళు విరిగి పోయాయి. అక్రమంగా ఇసుక మాఫియా జరుగుతున్న అధికారులు నిరక్ష ్ష్యం వహిస్తున్నారని నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని భారత ఐక్య యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ భారత ఐక్య విద్యార్థి మండల నాయకులు టోనీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అక్కడికి పోలీసులు వచ్చి ప్రమాదం చేసిన లారీ డ్రైవర్ పై చట్ట పరంగా కేసు నమోదు చేసి బాధితునికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు .

## కస్తూర్బా కళాశాలలో ప్రవేశానికి స్పాట్ అడ్మీషన్

*చెన్నారావుపేట, జూలై 19, (ప్రభాతవార్త)*

చెన్నారావుపేటలోని కస్తూర్బాగాంధీ బాలికల కళాశాలలో ప్రవేశానికి స్పాట్ అడ్మీషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సి పాల్ మెట్టుపల్లి జ్యోతి తెలిపారు. కళాశాల మొదటి సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూ ఫిమెయిల్ నర్సింగ్ నందు ఆరు సీట్లు, సీఈసీ గ్రూప్‌లో 19 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 21న జరిగే చివరి విడుత స్పాట్ కౌన్సిలింగ్‌లో పాల్గొని అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

*దుగ్గొండి, జూలై 19, (ప్రభాతవార్త)*



రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని డా.నాగభూషన్ వరంగల్ సైంటిస్టు సారంగం అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో శనివారం ఏరువాక సాగుబడి వరి, మిరప, మొక్కజొన్న పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తే ముందు మంచి విత్తనాలు ఎంపిక చేసుకోవాలన్నారు. మిర్చి, వరి పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి, ఏఈవో విజయ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయురాలి ఔదర్యం

*నెక్కొండ, జూలై 19, (ప్రభాతవార్త)*



మండలంలోని అప్పలరావు పేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు, ఎంపిపి వైస్ వెంకటాపురం విద్యార్థిని విద్యార్థులకు ఎస్జీటీ శోభారాణి పుస్తకాల బ్యాగులను అందించారు. ఎన్నో సంవత్సరాలుగా పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు స్కూలు బాగ్యులు, టీషర్ట్, ఇతర అవసరాల కోసం ఉపాధ్యాయురాలు ఔదర్యం చూపడంతో పాటు ఉపాధ్యాయురాలి కుమారుడు సైతం అమెరికా నుండి విద్యార్థుల అభ్యున్నతికి తమవంతు సహాయం అందిస్తున్నందున పాఠశాల తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల ఎంఈవో రత్నమాల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక శ్రీనివాస్, రమా, లావణ్య, సుధాకర్, కుమారస్వామి, సీఆర్పి దేవేందర్ పాల్గొన్నారు.




## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజయ్య మృతి

### మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

*చిట్యాల, జూలై 19 (ప్రభాతవార్త):*



మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోడెల రాజయ్య అనారోగ్యంతో మృతి చెందా డు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. రాజయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజయ్య మృతి పార్టీకి తీరని లోటనీ అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ కొక్కుల సదానంద ం, తదితరులు ఉండగా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగపురి రాజమోళి బిజెపి శ్రేణులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే 19 901991 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నవీన్, ఆకుల రవీందర్, గడ్డి రాజ్ కుమార్, భగవతా చారి, సాంబయ్య, సదానందం, స్వామి, మార్కండేయ, నందకుమార్, కుమార్, జితేందర్ మొగిలి తదితరులు ఉన్నారు.

## శ్రీ నేతాజీ పాఠశాలలో ముందస్తు బోనాల పండుగ

*గణపురం జూలై 19 (ప్రభాత వార్త)*




మండలంలోని బస్వరాజు పల్లి శ్రీ నేతాజీ పాఠశాలలో మహంకాళి అమ్మవారి బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య విద్యార్థులను ఉద్దేశించి బోనాల పండుగ విశిష్టతను తెలియజేశారు. బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగా జరుపుకునే ప్రత్యేక పండుగ. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఈ పండుగను జరుపుకుంటారని, మహిళలు అలంకరించిన బోనాలతో ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారనీ, భక్తిశ్రద్ధలతో పూజిస్తారని అన్నారు. తమ కుటుంబాలను రక్షి ంచమని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకుంటారని అన్నారు పండుగ సమయంలో ప్రత్యేకంగా డప్పు పాటలు కోలాటాలతో పోతరాజుల నృత్యాలతో ఊరేగింపులు జరుపుతారని చెప్పారు. పాఠశాల పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అమ్మవారి దీవెనలు మెండుగా ఉండాలని ప్రార్థించారు. ఇట్టి ఉత్సవంలో పిల్లలు మహంకాళి పోతరాజుల వేషధారణలతో బోనాల పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ అలరింపజేశారు.




# అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*రేగొండ జూలై 19 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం గోరి కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం సంవత్సరం కాలంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు, కార్డుల్లో నూతన పేర్లు జత చేయడం చేపట్టినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 5967 నూతన రేషన్ కార్డులు, 10349 అదనపు కుటుంబ సభ్యులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్డులు మంజూరుతో 33,017 మంది సభ్యులు



లబ్ధి పొందుతున్నారని, అదనంగా 200 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులు జారీ, కుటుంబ సభ్యులు నమోదు చేయు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఇంకనూ అర్హులై ఉండి రేషన్ కార్డు లేని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ చరిత్రలో ఎన్నడు లేని విధంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డులు జారీ చేయడం ప్రతి పేద కుటుంబానికి ఎంతో అవసరమని వీటి ద్వారా వివిధ రకాలైన ధ్రువీకరణ పత్రాలు జారీ, ఉచిత వైద్య సేవలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 8993 నూతన రేషన్ కార్డులు, 14949 మంది అదనపు కుటుంబ సభ్యులు నమోదు జరిగిందని తెలిపారు. ఇట్టి మంజూరు ద్వారా 48,524 మంది సభ్యులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇందుకు గాను మొత్తం 300 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులోని ప్రతి సభ్యునికి 6 కిలోలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హత మేరకు కార్డులు మంజూరు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజాపాలన, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసిన వారందరికీ సమగ్ర విచారణ అనంతరం రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డులు ప్రజలకు చాలా ఉపయోగకరమని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపిడిఓ రాం ప్రసాద రావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి సన్మానం

*కాళేశ్వరం; జూలై 19, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం.స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశం కోసం మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని. కోలా శాన్వి. రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ కి ఎంపికైనట్లు. పాఠశాల. ప్రధానోపాధ్యాయులు పెంటిశ్యామ్.తెలిపారు, ఇటీవల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని. క్రీడాపాఠశాలకు, ఎంపికవడం జరిగింది ఎంపికైనటువంటి. విద్యార్థిని.కోల శాన్వికి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు డి రాజేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటిశ్యామ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైపర్సన్ సుంకరి లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్, నస్రీన్, శాలువాలతో సన్మానం చేసి అభినందించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో. విద్యతో పాటు క్రీడలకు మంచి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రభుత్వం మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదిగి పిల్లలు శారీరకంగా దృఢంగా. ఉంటారని ఆయన అన్నారు.

## నూతన గ్రంధాలయ చైర్మన్ కలిసిన పీసీసీసభ్యులు

*మహాముత్తారం, జూలై 19, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నూతనంగా నియమించబడ్డ జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబును టీపీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా పూల బొకేను అందజేసి, శాలువాతో సన్మానం చేశారు. అయన వెంట నాయకులు రాంనారాయణ, రాజు ఉన్నారు

## గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

*కాటారం, జూలై 19, ప్రభాతవార్త*

నూతనంగాజయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నియమించబడ్డ మహాదేవపూర్ కు చెందిన కోట రాజబాబును కాటారం మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజబాబుకు శుభాకాంక్షలు తెలిపి శాలువా, పూల భూకేలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు పంతకాని సమ్మయ్య, బొడ్డు మల్లయ్య, ఆదివారం పేట మాజీ సర్పంచ్ చీర్ల తిరుపతిరెడ్డి, డి సిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మి రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

*కాటారం, జూలై 19, ప్రభాతవార్త*



నూతనంగాజయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నియమించబడ్డ మహాదేవపూర్ కు చెందిన కోట రాజబాబును కాటారం మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజబాబుకు శుభాకాంక్షలు తెలిపి శాలువా, పూల భూకేలతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు పంతకాని సమ్మయ్య, బొడ్డు మల్లయ్య, ఆదివారం పేట మాజీ సర్పంచ్ చీర్ల తిరుపతిరెడ్డి, డి సిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మి రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హడల్ జిమ్ సెంటర్ ను సందర్శించిన మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ టైటిల్ విన్నర్..!

*కాటారం, జూలై 19, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని హడల్ జిమ్ సెంటర్ ను శనివారం 2022 మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ టైటిల్ విన్నర్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి కి హడల్ జిమ్ నిర్వాహకులు ఏల్పుల శ్రీనివాస్,సాగర్ లు పుష్ప గుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి జిమ్ సెంటర్ లోని యువకులకు బాడీ బిల్డింగ్ పై అవగాహన కల్పిస్తూ వెయిట్ లిఫ్టింగ్ మెలకువలు నేర్పుతూ పలు సూచనలు అందించారు.

# రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*టేకుమట్ల జూలై 19 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రేషన్ కార్డులు అర్హులైన ప్రతి పేదవాడికి మంజూరు అవుతాయని, రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక తహసిల్దార్ కె విజయలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటుచేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై రేషన్ కార్డుల మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ టేకుమట్ల మండలానికి 840 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, అందులో 780 నూతన పేర్ల చేర్పు కు సంబంధించినవి అని, 340 కొత్త రేషన్ కార్డులకు గాను, 61 రేషన్ కార్డుల మంజూరు పత్రాలు ఇవ్వడం జరిగిందని, ఇంకనూ రేషన్



కార్డు మంజూరు గాక ఉన్న వ్యక్తులు ఎవరైనా ఉంటే మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని రేషన్ కార్డు మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అనేకమంది నిరుపేదలు రేషన్ కార్డు మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మంజూరు కానీ రేషన్ కార్డులు అన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రేషన్ కార్డుల మంజూరు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అలాంటి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ స్థానాలు గెలిపించే కోసం కృషి చేయాలని ప్రజలను ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్, డిసిసి అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, తోట గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతె రాజమోళి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లింగంపల్లి కిరణ్ రావు, కనుమరుగుల సంపత్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండ రఘోత్తం రెడ్డి, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ పై దాడికి యత్నించిన గుర్తు తెలియని వ్యక్తులు

*జూలై 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:శనివారం సాయంత్రం కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయం లోకి చొరబడి రాజేష్ అనే కండక్టర్ హన్మకొండ డిస్పెన్సరీ లో ఫార్మసిస్టుగా పనిచేస్తున్న అతనిని తిరిగి కండక్టర్గా వెళ్ళమని చెప్పింది ఎవరు అంటూ రీజినల్ మేనేజర్ ఛాంబర్ లోకి చొరబడి ఆర్ఎంపై కుర్చీ లేపి బల్లగుద్ది దౌర్జన్యం చేశారు. వివరాల్లోకి వెళ్ళగా భూక్య రాజేష్ అనే భూపాలపల్లి డిపోకు చెందిన కండక్టర్ హన్మకొండ డిస్పెన్సరీలో కొంతకాలంగా అవుట్ ఆఫ్ డిసిగ్నేషన్ (ఒడి)లో ఫార్మసిస్ట్ గా పని చేస్తున్నాడు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని డిపోలలో కండక్టర్ ల కొరత ఉండడంతో ఆర్టీసీ ప్రధాన కార్యాలయం బస్సు భవన్ నుండి అవుట్ ఆఫ్ డెసిగ్నేషన్ లో ఉన్న అందరిని తొలగించి తిరిగి వాళ్ళ విధులు కండక్టర్స్ లేక డ్రైవర్స్ గా కొనసాగించమని ఆర్టీసీ ప్రధాన కార్యాలయం బస్సు భవన్ నుండి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రధాన కార్యాలయం బస్సు భవన్ ఆదేశాల ప్రకారం పర్సనల్ ఆఫీసర్ ( పిఒ ) డి. సైదులు తిరిగి రాజేష్ ని కండక్టర్గా తన విధులకు వెళ్ళమంటూ ఆదేశాలు జారీ చేశారు. దానిని పురస్కరించుకొని భూక్య రాజేష్ కండక్టర్ లౌడియా రాజు నాయక్ అనే రిపోర్టర్ అని చెప్పుకునే వ్యక్తితో పాటు కొంతమందిని రీజినల్ మేనేజర్ కార్యాలయం పైకి పంపి తన విషయమై రీజనల్ మేనేజర్ గారిని గట్టిగా అడగమని పంపినట్లు తెలిసింది. అదే సమయంలో డ్రైవర్లకు శిక్షణ ఇస్తున్న రీజినల్ మేనేజర్ ఛాంబర్ లోకి వారు చొరబడి డిస్పెన్సరీ లో ఫార్మసిస్ట్ గా పని చేస్తున్న రాజేష్ ను ఎందుకు తీసేశావు, కండక్టర్ రాజేష్ ను తిరిగి ఫార్మసిస్ట్ గా పెట్టుకోమంటూ గొడవకు దిగారు. దానికి సమాధానంగా రీజినల్ మేనేజర్ ప్రధాన కార్యాలయం బస్ భవన్ నుండి వచ్చిన ఆదేశం ప్రకారం మేము తిరిగి తన విధులు తనకు అప్పజెప్పాము అని అనటంతోనే, అతని తొలగించడానికి వీల్లేదు అంటూ బల్ల గుద్ది కుర్చీ పైకి లేపి దౌర్జన్యం చేయడం గమనించిన ఆర్టీసీ సిబ్బంది దాడికి పాల్పడ్డ వారిని ఆపి బయటికి పంపి వేయడం జరిగింది. ఈ హఠాత్ సంఘటనతో రీజినల్ మేనేజర్ తో పాటు కార్యాలయ సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే ఆర్ ఎం పై దౌర్జన్యానికి దిగిన వ్యక్తులపై రీజినల్ మేనేజర్ కార్యాలయ పర్సనల్ ఆఫీసర్ డి. సైదులు, ఆర్ఎం పిఏ రమేష్ లు హనుమకొండ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

## లాఠీలతో తూటాలతో ఉద్యమాన్ని ఆపలేరు

**.. దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నించిన విద్యార్థి సంఘు నాయకులు అడ్డుకున్న పోలీసులు పోలీసులకు విద్యార్థి సంఘు నాయకులకు మధ్య తీవ్రతోపులాట**

**చివరికి రోడ్డుపై కేటాయించి ధర్నా నిర్వహించిన నాయకులు**

*జులై 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*




శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23న జరిగే బంద్ ను జయప్రదం కోరుతూ విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ కాళోజీ జంక్షన్లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి యాత్నించిన విద్యార్థి సంఘు నాయకులను పోలీసులు అడ్డుకోగా పోలీసులకు విద్యార్థి సంఘు నాయకులకు తీవ్ర తోపులాట జరిగింది. ఆగ్రహించిన సంఘు నాయకులు రోడ్డుపై బైటాయించారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ( ఏఐఎఫ్డిఎస్) రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి, (ఎస్ఎఫ్ఐ) మంద శ్రీకాంత్, (ఏఐఎస్ఎఫ్) భాషబోయిన సంతోష్, (పి డి ఎస్ యు) జిల్లా కార్యదర్శి రాచకొండ రంజిత్.(పిడిఎస్యు) జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష (పిడిఎస్యు) జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ (ఏఐఎస్బి) జిల్లా కన్వీనర్ రోహిత్లో మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా విద్యారంగాన్ని విస్మరించిన సందర్భంలో విద్యార్థులు , నిరుద్యోగులు ఒకటై ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రభుత్వాన్ని గద్ద దింపి సాగనంపడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యావ్యతిరేక విధానాలని అవలంబిస్తుంది. విద్యారంగాన్ని విస్మరించడంలో టిఆర్ఎస్ ,కాంగ్రెస్లకు తేడా ఏమీ లేదని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు, విద్యారంగంపై దృష్టి సారించి విద్యాశాఖకు మంత్రిని కేటాయించి పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల పైచిలుకు ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లకు మిస్ కాస్మోటిక్స్ ధరలను పెంచాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న సంక్షేమ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులకు ఉచిత బస్పాసులను అందివ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు, ఎంఈఓ పోస్టు, డీవో పోస్టులు భర్తీ చేయాలని దాంతోపాటు మరోవైపు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో, కళాశాలలో రాష్ట్రవ్యాప్తంగా కొత్త రకమైన దోపిడీకి తెరలేపుతున్నాయని దీని అరికట్టడంలో విద్యాశాఖ విఫలమైందని విమర్శించారు. వేల రూపాయల డొనేషన్లు, లక్షల రూపాయల ఫీజులు, వసూలు చేస్తూ పేద బడుగు బలైన వర్గాల తల్లిదండ్రుల ఆశను ఆసరాగా చేసుకొని మూడు పువ్వులు ఆరు కాయలు ఉన్నచందంగా దందాను జిల్లా కేంద్రంలో నడిపిస్తున్నారని జీవో నెంబర్ 92, ప్రకారం ఒలంపియాడ్, డీజీ, టెక్నో, అన్న ముద్దు పేర్లు పెట్టవద్దు అన్న ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ దాని తుంగలోకి స్మార్ట్ పేర్లు పెట్టుకొని అదనంగా ఫీజులు దండుకుంటున్నారని.. పాఠ్యపుస్తకాల రూపంలో లక్షల రూపాయలు దండుకుంటున్నారని.. కళాశాలలో సైతం ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి ఒక పర్మిషన్ పై రకరకాల క్యాంపస్లు నడిపిస్తూ కొన్ని కళాశాలలో ల్యాబ్, సరైన ఇన్ఫ్రాస్ట్రక్చర్, విశాలమైన తరగతి గదులు, క్వాలిఫైడ్ లెక్చరర్స్ లేకుండానే పుట్టగొడుగుల పుట్టుకస్తూ అకాడమీల పేర్లతో అందంగా దోపిడి చేస్తున్నారని వీటిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున7 వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని పిలుపునిస్తూ ఈ సమస్యల పరిష్కారం కోసం జులై 23న వామపక్ష విద్యార్థి సంఘాల పాఠశాలలు కళాశాలల బంద్ ను అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు బందుకు సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఐస్టాలిన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ,జిల్లా సహాయ కార్యదర్శి బి రెడ్డి జశ్వంత్. గణేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జు జ్యోతి. కసరబోయిన రవితేజ. జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్, అనిల్, రాథోడ్, రాజు, అమ్రిష్, అభినవ్ రెడ్డి, పిడిఎస్యు జిల్లా నాయకులు హనంకొండ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ జిల్లా కమిటీ సభ్యులు డానియల్ నాయకులు సాయి హర్షత్ పృథ్వీ నందు సిద్దు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.మరో పిడిఎస్యు నాయకులు వి కావ్య. బి గణేష్. వినయ్ మరో పి డి ఎస్ యు నాయకులు నాయకులు సాయి ఏఐఎస్బి జిల్లా నాయకులు ఎండి అయాన్ లు పాల్గొన్నారు.

## శ్రీ వేద పాఠశాలలో బోనాల సంబరాలు.

*శాయంపేట, జులై 19, (ప్రభాతవార్త)*

తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతికైన తెలంగాణ బోనాల సంబరాలను మండలంలోని పెద్దకోడపాక శ్రీ వేద పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ మేరకు శనివారం విజయ్ మాట్లాడుతూ తెలంగాణలో ఆషాడ మాసంలో గ్రామ గ్రామన బోనాల పండుగ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలివాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రియాంక, కీర్తి రెడ్డి, సౌందర్య, వేద విద్యార్థులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాల నియంత్రణ పై అవగాహన

*శాయంపేట, జులై 19, (ప్రభాతవార్త)*

మండల కేంద్రంలోని ఎం జె పి గురుకుల (బాలుర)పాఠశాలలో శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం విద్యార్థులకు మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి బిక్షపతి,ఎస్సై జక్కుల పరమేష్,ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల వైద్యులు సాయి కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కి అలవాటు పడకుండా దూరంగా ఉండాలని, చదువే ఒక లక్ష ్యంగా ఎంచుకొని, మీ భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలన్నారు.తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న ఆశయాలను నిలబెట్టాలని విద్యార్థులకి వెల్లడించారు. తల్లితండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారనే విషయం విద్యార్థులు గమనించాలని కోరారు. దేశ అభివృద్ధికై మాదక ద్రవ్యాల నియంత్రణ ఎంతో అవసరమని వివరించారు.డ్రగ్స్ నిర్మూలనకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. అనంతరం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి రేవతి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపన్యాసాలు చేసి ప్రహరీ క్లబ్ ప్రతిజ్ఞను జరిపారు.




## పింగిళి కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహన

*ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండ జూలై 19 :*



స్థానిక ప్రభుత్వ పింగిళి మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల, హనుమకొండలో మూడవ శనివారం రోజున సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి .చంద్రమోళి మాట్లాడుతూ, విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, వీటి ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, మానసిక వికాసం పెంపొందించబడి, వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడుతోపాటు వాటిని భవిష్యత్ తరాలకు అందించడానికి సహాయ పడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులు నృత్యం, పాటలు, మోనో యాక్షన్, మూకాభినయం, స్కిట్ లతో అలరించారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ లక్ష్మీ ్రకాంతం, డాక్టర్ బి మమత, డాక్టర్ పి అరుణ, కే రాజేశ్వరి, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు మరియు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని బృందం పాల్గొని విజయవంతం చేశారు.

## రేషన్ కార్డుల పంపిణీ నూతన శకానికి నాంది.

*శాయంపేట, జులై 19, (ప్రభాతవార్త)*



రేషన్ కార్డుల పంపిణీ నూతన శకానికి నాంది అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ నారాయణ, తహసిల్దార్ సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చల్లా చక్రపాణి, మారేపల్లి రవీందర్, చిందం రవి, రేణుకుంట్ల సదయ్య,ఏరుకొండ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

*జులై 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

: హనుమకొండ జిల్లా పలివేల్పులలోని ప్రాథమిక పాఠశాలను, రెండో అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో కొత్తగా ఎంతమంది విద్యార్థులు చేరారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా రెండో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు ఏమేమి అందిస్తున్నారని వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

ఆకట్టుకున్న పోతరాజు వేషధారణ, సంప్రదాయ వస్త్రాలు

ఘనంగా వనమహోత్సవం, గోరింటాకు సంబురాలు







**ప్రభాతవార్త,వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని జవహర్ నగర్ ఆదర్శ పాఠశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులంతా కలిసి నైవేద్యాన్ని తయారు చేసి విద్యార్థులు, ఉపాధ్యా యులు కలిసి బోనాల పండుగను జరుపుకున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని సంప్రదాయ బద్ధంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సవాల్లో పాల్గొన్నారు. డప్పు చప్పుళ్ళ విద్యార్థులు పోతరాజు వేషధారణ, సంప్రదాయ వస్త్రాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ అని, బోనాల పండగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. అంబ రాన్నంటిన గోరింటాకు సంబురాలుఆశాడంలో భాగమైన "గోరింటాకు సంబరాలు" అంబరాన్ని అంటాయి. ఈ సంబరాల్లో భాగంగా విద్యార్థినీలు పాఠశాలలో గోరింటాకు చెట్ల నుండి గోరింటాకు సేకరించి, దానిని ముద్దగా చేసి ఒకరికి చేతికి మరొకరు అలంకరించుకున్నారు. విద్యార్థినులందరూ గోరింటాకు పెట్టుకుని ఎంతో ఆనందోత్సహాలతో కేరింతలు కొట్టారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థినీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ మాట్లాడుతూ.. గోరింటాకు యొక్క విశిష్టత మరియు గోరింట పూచింది కొమ్మ లేకుండా.. ఇలా పాడుకుంటూ అందంగా మురిసిపోతారని మహిళలు ఆషాఢ మాసంలో.. మిగతా రోజుల్లో పెట్టుకున్నా పెట్టుకోకపోయినా.. ఆషాడంలో ప్రతి ఆడపిల్ల తమ చేతులు, కాళ్ళకి అందంగా గోరింటాకు పెట్టుకుని మురిసిపోతుంటారని, మన వాతావరణం ప్రకారం ఆషాడంలో వర్షాలు పడుతుంటాయి. దీంతో వాతావరణం అంతా చల్లగా మారుతుంది. అంతేనా, సూక్ష్మ క్రిములు పెరిగి అంటురోగాలు వ్యాపిస్తాయి. కావున అందరూ గోరింటాకు పెట్టుకోవడం వలన సూక్ష్మ క్రిముల నివారణలో భాగమవుతుందని అన్నారు.ఘనంగా వన మహోత్సవం పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృష్ణ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి పరిరక్షించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రఘు, ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, అరుణ, షంశోద్దీన్, మంజుల, అనురాధ, రామదాసు, అరుణ, సుధారాణి, అమీన సుల్తాన, కుమారస్వామి, ప్రవీణ్, అశోక్, రమేష్, ఫక్రుద్దీన్, వినోద్, మోనిక, యూత్ సభ్యులు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు

గొంది రాజేష్ డిమాండ్




**గోవిందరావుపేట ప్రభాతవార్త.** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ పసర గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరుతూ, ప్రధాన రహదారి నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి అందజేశారు .ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి రాజేష్ మాట్లాడుతూ పసర గ్రామంలో 950 మంది ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారు ఉన్నారని ఆయన తెలిపారు.కానీ ప్రభుత్వం కేవలం 52 మంది మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు.మిగతా 900 మంది పరిస్థితి ఏంటని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి గ్రామంలో అర్హులైన వారికి ఇండ్లు రాలేదని ఆయన ఆరోపించారు.ఒక్కొక్కరి దగ్గర నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు గుంజు తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.కూలి నాలు చేసుకుంటూ జీవనం గడిపే వారి దగ్గర నుండి ఇంద్రమ్మ ఇల్లు ఇస్తామని పేరుతో డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటని అన్నారు. గ్రామంలో నిరుపేదలను కాంగ్రెస్ పార్టీ నాయకులు భ్రమల్లో ముంచుతున్నారని విమర్శించారు. ప్రజలు ఎవరు ప్రలోభాలకు గురికావద్దని కాంగ్రెస్ నాయకులు పెట్టే భ్రమలకు లోను కావద్దని అన్నారు. ప్రభుత్వ ఖజానా నుండి వచ్చే ప్రతి పైసా ప్రజలదని సంక్షేమ పథకాల రూపంలో అవి ప్రజలకు చేరాలని అన్నారు. అలాంటి సంక్షేమ పథకాలు ప్రజలకు దరికి చేరకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డంకిగా మారారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు తమ ప్రవర్తన మార్చుకుని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజలందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలనేది కమ్యూనిస్టుల కళ అని అన్నారు. ప్రజల కోసం సిపిఎం పార్టీ అనేక పోరాటాలు నిర్వహించిందని ఆయన తెలిపారు. ప్రజలందరికీ ఇల్లు వచ్చేంత వరకు ప్రజల పక్షాన పోరాడుతామని ఆయన అన్నారు. లేనట్లయితే ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి ,పొదిల్లా చిట్టిబాబు, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి సిఐటియు మండల కార్యదర్శి జిట్టబోయిన రమేష్ గ్రామ కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,పల్లపు రాజు, మన్సోజు బ్రహ్మాచారి, రాజేశ్వరి,సువర్ణ, కవిత, కొమ్ము రాజు, సమ్మక్క, సరళ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## నా అభివృద్ధికి తొలిమెట్టు జర్నలిజమే : రజాకార్ సినిమా దర్శకుడు యాట

చిట్యాల, జులై 19,ప్రభాతవార్త

మారుమూల గ్రామంలో పుట్టి పెరిగి, సినీ పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు పొందడానికి తొలిమెట్టుగా జర్నలిజమే కారణం అయిందని గద్దర్ అవార్డు గ్రహిత, రజాకార్ చిత్ర దర్శకుడు యాట సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక ఆక్స్ఫర్డ్ పాఠశాలలో టియుడబ్ల్యూజె ఐజేయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. పూలమాలవేసి, శాలువా కప్పి జ్ఞాపకను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు యేల్ల బయ్యన్న, కార్యదర్శి పెద్ది నరేందర్, మండల అధ్యక్షుడు మెండే వెంకన్న, ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్, మిర్యాల ప్రకాష్, ఏళ్ల వెంకన్న, కూనూరు మధు, జిట్టా మల్లేష్ అమరోజు వెంకన్న, మెహర్ బాబు, కాలిన శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కాంగ్రెస్ నేత గౌని అంజయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం.

తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్..



**మేడారం ప్రభాతవార్త (జూలై19)** కాంగ్రేసు నేత గౌని అంజయ్య దినకర్మకు కాంగ్రేసు పార్టీ ఆర్థకసాయం చేశారు శనివారం రోజునా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు పెద్దలు పైడాకుల అశోకన్న సూచనల మేరకు, సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని అంజయ్య గౌడ్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు వారి నివాసం వద్దకు వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఆయన దశదినకర్మలకు గాను 10,500 వేల రూపాయలను ఆర్థిక సాయం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు అని భరోసానిచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో. మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రేమ్ లచ్చు పటేల్, మాజీ సర్పంచ్ ఈర్ప సునీల్, పాక సాంబయ్య, భూషణబోయిన రవి, యానాలా సిద్దిరెడ్డి, అనుమండ్ల రాజిరెడ్డి, కళ్ళెబోయిన భద్రయ్య, రంగబోయిన జగదీష్ , కుర్రి పోశాలు, కట్ల ఓదెలు, పిట్టల సారయ్య, ఆలేటి జైపాల్ రెడ్డి, పీరీల వెంకన్న, కల్తీ రమేష్, ఎం చారి, బంగారి రమేష్, మోకాళ్ళ వెంకటేష్, బంగారి శ్రీధర్, ఈర్ప జగన్, తదితరులు పాల్గొన్నారు

## నవంబర్ నాటికి ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేసి వైద్య సేవలు అందించేందుకు చర్యలు

వైద్యాధికారులను, సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించిన .

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నకిరేకల్. ప్రభాతవార్త. జూలై 19** శనివారం ఆమె నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు .కాంట్రాక్టర్, వైద్యాధికారి శోభారాణి తో మాట్లాడుతూ త్వరితగతిన ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ,నవంబర్ లోగా నిర్మాణం పూర్తయితే నవంబర్ నుండి ప్రజలకు వైద్య సేవలు అందు బాటులోకి అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రస్తుత ఆస్పత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు, అనస్తీసియా డాక్టర్, శోభారాణి మండల తహసిల్దార్ యాదగిరి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

# సమస్యలతో ఆశ్రమ స్కూళ్ల విద్యార్థులు అవస్థలు

**భవనాలు నీర్మించి అసంపుర్తిగ వదిలేసె ,**
**ఐటి డి ఏ అదికారుల నిర్లక్షా నికి నిదర్సనం,**
**తాడ్వాయిలో ఇదేపరిస్తితి,**
**ఏ,జి,సి,కాలేజిలో కూడ ,**
**కాల్వపెల్లిలో మరుగు దొడ్లు మరమ్మత్తులు,**
**మంత్రిసీతక్క చెప్పినా అదికా రులు గాలికివదిలేసె,,**



**మేడారం ప్రభాతవార్త జూలై 19** గిరిజన ఆశ్రమస్కూళ్లలో అదనపు గదులు సమస్య వెంటాడుతుంది. గదులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రమైతాడ్వాయిలో అదనపు గదులు లేవు కొత్తభవనం అసంపూర్తిగ ఉంది. మరుగుదొడ్ల మరమ్మత్తులు చేయించ వలెను ఇటు విద్యార్థులకు, అటు ఉపాద్యాయులకు,, కాల్వపెల్లిలో మరగు దొడ్లు మరుగున పడ్డాయి, కొడిశలలో ఇదేపరిస్థితులు ఉన్నాయి. రంగాపురం ఆశ్రమపాఠశాల్లో హెడ్మాస్టర్లు ఐటిడి ఏ అదిచారుల దృష్టికి తేవడం లేదా? లేక చెప్తినా పట్టించుకోవడం లేదా అనేది కాలయాపనలో ఉందని తెలుస్తుంది. సమస్యలను పట్టించుకోవలసిన నిర్వహకులు పట్టించు కోక సమస్యలు గాలికి వదీలేసినట్లుగానా మీటింగుల్లో ఇంజనీరింగు అదికారులు, విద్యావిభాగం ఉన్నతాదికారుల దృష్టికి వచ్చినప్పటికి చూద్దాంలె చేద్దాంలె అన్నట్లుగ వ్యవహరిస్తున్నారనె ఆరోపనలు వస్తున్నాయి. గిరిజన విద్యార్థులు చదువుకునె అశ్రమస్తుల్లలో సమస్యలు లేకుండా సౌకర్యాలు కల్పించాలనె ఉద్దేశ్యంతో రాష్ట, కేంద్ర ప్రభుత్వాలు కోట్లాదిరూపాయలను వెచ్చించు తున్నారు. కాని ఆశ్రమస్కూల్లలో ఎక్కడిసమస్యలు ఎక్కడవేసిన గొంగలి అక్కడే అనేచందంగా ఉన్నాయి, చిన్నబోయిన పెల్లి ఆశ్రమస్కూల్ లో మూడేండ్లుగా సోలార్ ఏర్పాటులేదు విద్యార్థులు బోర్ నీల్లతోనె స్నానాలు చేస్తున్నారు. తాడ్వాయి మండలం రంగాపురంస్కూల్ లో లక్షలాది రూపాయల విలువగల సోలార్ ఖాలీగా ఉంటుంది, కాల్వపెల్లిలో మరుగు దొడ్లు మరమ్మత్తులో ఉన్నాయి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టించు కున్న నాదుడె కరువయారు. తాడ్వాయిలో ఏ జీ సి కాలేజిలో అదనపు గదులు లేక ఒకే భవనంలో ఇటు తరగతులు, అటుహస్టల్ సాగుతుంది, విద్యార్థుల మొర చెవిన పట్టించుకున్నవాల్లె లేకపో లేదంటున్నారు. ఏప్రిల్ లో మంత్రిసీతక్క తాడ్వాయిలోని ఏ జి సి కాలేజికి వస్తె బాలికలు అదనపు గదులు,,మరగుదొడ్ల మరమ్మతుల సమస్యను చెప్పారు అక్కడె ఉన్న పీ ఓ కు,ఇంజనీరింగు అదికారులను ఈసమస్య పరిస్క రించమని ఆదేశించారు, అనంతరం ఆసమస్యను అధికారులు గాలికి వదిలేశారు విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పిటికైన విద్యా విభాగం అదికారులు ఆశ్రమస్కూల్లను సందర్సించి సమస్యను పట్టించుకుని పరిస్కరించాలని గిరిజన ససంక్షేమ కోరుతున్నాయి. లేకపోతె మంత్రిసీతక్క దృష్టికి పోతుందని అంటున్నారు.

# ఏజెన్సీలో కరెంటోళ్ల కష్టాలు సూడ తరమా

**రాత్రి సమయాల్లో కరెంట్ పోతె సిబ్బంది భాధలు ఎన్నెన్నో**
**ఆల కించె నాధెడె కరువాయె ,గాలి ,దుమారం రాకున్నా,**
**యథా, విధిరోజులో తీగెలు తెగడం, పీజులు పోవడం,**
**అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని, స్తంబాలు ఎక్కడం,**



**మేడారం ప్రభాతవార్త (జూలై 19)** కరెంటోళ్ల కష్టాలు సూడతరమా? అనేవిధంగా ఉన్నాయి, మండలంలో ఏగ్రామంలో ఎప్పుడు కరెంట్ పోయినా ప్రజలు, చంటిపిల్లలు, వృద్దులు చీకట్లో ఉంటారు, దోమలబెడద తో ఇబ్బందులు పడతారని ఆలోచనచేసి విషయం తెలవగానే ఎక్కడైతె ఏవీదిలో కరెంట్ పోయిందో అక్కడికి వెల్లుతున్నారు. ప్రాబ్లం తెల్సుకోని పగలైతె ఎండని లెక్కచేయక ఎల్ సి తీసుకోని తీగెలు పెట్టడం, పీజైతె అవివేయడం, ఇంకేమైన అయితె చూడటం చేసి కరెంట్ సరఫరా చేస్తున్నారు. కాటాపురం ఏరియాలో తరచూరాత్రివేళలో కరెంట్ పోతుంది. రాత్రిపోతె వెల్లిస్తంబం ఎక్కి వైర్లు పెట్టిసరఫరా ఇవ్వాల్సి వస్తుంది. వర్షాలు కురుస్తె ఆ ఇబ్బందులు వేరే ఉంటాయి. ఓ ప్రజాప్రతినిధి గాని ఓ వార్డునెంబర్ గాని మరొకరు మహిళా సంఘం గాని ఇంకెవరు కార్పెంటర్ వాల్లుగాని కరెంటోళ్ల కష్టాలను ఆలకించక పోవడం ఆశ్చర్యం వేస్తుంది. అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని అర్థరాత్రి సరఫరా ఇస్తున్నారు. వాల్లకు భార్యాపిల్లలు ఉన్నారు. అయ్యో, పాపం అనేవాల్లెలేకపోవడం ఎంతభాధకరంగా ఉంటుందో ఒక్కసారి తెల్సు కోండని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తాయి సిబ్బంధి నుంచిమండల స్తాయి సిబ్బంది, అధికారి దాక పట్టించుకునే వాల్లేకరువయారని అంటు న్నారు. కరెంటుబిల్లులకోసం ఇండ్లకు వెల్లితె దాహంవేస్తుందో మరి ఈ మజ్జిగ తాగండి, గీమంచినీళ్లు తాగండి కూర్చోండి అనేవాల్లే లేకపోవడం ఆశ్చర్యం వేస్తుంది. ఒకొక్కసారీ కాటాపురంలో సాయంత్రం కరెంట్ పోతె చీకటీ అవుతుంది. 6 గంటల నుంచి 8 గంటల దాక దామెరవాయి నుంచి మొదలుకుని కొత్తూరు, కోమటిపెల్లి, కమలాపురం దాక అడవిలో టార్చిలైట్ల వెలుతురులో లైన్లుచెక్ చేస్తు వెల్లవలసి వస్తుంది. విషకీటకాలు కాళ్లకింద పడితె ప్రాణాలకు ప్రాణహని ఉంటుంది. జాగ్రత్తలు పడుతు వెల్లి ఎక్కడ తీగెలు పోయినవో చూసిసరఫరా వేసిరావడం జరుగుతుంది. మాభాధలు పై అధి కారులు గాని, గ్రామాలలో ప్రజలు గానిపట్టించుకున్న దాకలాలు లేవంటున్నారు. ఆఫీసర్లు హాయిగా ఉంటారు. పనులుచేయించుతున్న కంట్రాక్టర్ నాణ్యతలేని సామాగ్రిని పెట్టిచేతులు దులుపుకుంటున్నారు. ఇక్కడబాదపడేది. ఏమైన సమస్యవస్తె గ్రామ స్తాయిలో, మండల స్తాయిలో సిబ్బందికె ఇబ్బందులు ఉంటాయి.

# పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా వన మహోత్సవం

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*

పసర 163 వ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏపీ.ఓ ఈ.జీ.ఎస్ ప్రసన్న, డాక్టర్ సుహాన, గ్రామపంచాయతీ సెక్రటరీ శరత్ బాబు, జూనియర్ అసిస్టెంట్ శ్వేత ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వన మహోత్సవం సిద్దార్థ స్కూల్ విద్యార్థులతో,కలిసి మొక్కలు నాటారు. హాస్పిటల్ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రసన్న , సుహాన, శరత్ బాబులు మాట్లాడుతూ, మొక్కలు నాటి వాటిని పెంచడం, సంరక్షి ంచడం సామాజిక బాధ్యత అని తెలిపారు. చెట్లను కొట్టేయడం వల్ల వాతావరణంలో సమతుల్యత లోపించి, సకాలంలో వర్షాలు పడడం లేదని, ఎండలు ఎక్కువగా కాస్తున్నాయని, ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కోరారు. ప్రతీ విద్యార్థి ఇంటి ఆవరణంలో మొక్కలును నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. అనంతరం విద్యార్థుల చేత వృక్షో రకతి రక్షిత: అని ప్రతిజ్ఞ చేయించి, పచ్చదనం మన ప్రగతికి సంకేతం అని సూచించి 100 మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ మెతిలాల్, గ్రామపంచాయతీ కారోబార్ సీతయ్య, మహేష్, ఆస్పత్రి సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఏటూర్‌నాగారం వార్త

# కేజీబీవీ మంగపేట ఇంటర్మీడియట్ లో స్పాట్ అడ్మిషన్లు.

*మంగపేట జూలై 19, ప్రభాత వార్త.*

మంగపేట మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ జరుగుచున్నవని ఎంపీసీ నందు 30, బైపీసీ నందు 10 అడ్మిషన్లు ఉన్నవని అవి కేవలం బాలికలకు మాత్రమే అందుబాటులో కలవని అదే విధంగా అరవ తరగతిలో ఆరు ఎనిమిదవ తరగతిలో లో 5 తొమ్మిదవ తరగతిలో లో పది అడ్మిషన్లు ఖాళీగా ఉన్నవి ఈ అవకాశాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోగలరని ఒక ప్రకటనలో కేజీబీవీ మంగపేట స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ తెలియజేస్తూ వెల్ క్వాలిఫై మరియు అనుభవం కలిగిన ఉపాధ్యాయులు మా పాఠశాలలో ఉన్నారని తెలియజేస్తూ ఇంటర్మీడియట్ లో 2024 25 సంవత్సరంలో ఎంపీసీ ఫస్టియర్ నందు జిల్లా ద్వితీయ ర్యాంకు సాధించడం డిజిటల్ విద్యతోపాటు విద్యార్థులకు హాస్టల్ వసతి రుచికరమైన భోజన సదుపాయం కలదు అని తెలియజేసినారు.

# ములుగులో వికలాంగుల మహా గర్జన సభను విజయవంతం చేయండి.

*మంగపేట జులై19, ప్రభాత వార్త.*



ఎమ్మార్పీఎస్ గుగ్గిళ్ల సురేష్ మాదిగ మండల ఇంచార్జి ఎంపెల్లి శంకర్ మాదిగ ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రం లో పద్మ శ్రీ అవార్డు గ్రహిత ఆరోగ్య శ్రీ దాత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ముఖ్య అ ధితిగా ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇంచార్జి చేతల రమేష్ మాదిగ ఎమ్మెస్పి కో ఇంచార్జి తడుగుల విజయ్ మాదిగ రాష్ట్ర నాయకులు మంచోజు చంద్రమోగిలి చారి ఎం ఎస్ పీ జిల్లా నాయకులు వావిలాల స్వామి మాదిగ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ రూపాయలు 6000, ఇతర ఆసరా పెన్షన్లు 4000, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000 లు వెంటనే ఇవ్వాలని హామీ ఇచ్చిన నాటినుండి బకాయిలతో సహా చెల్లించాలని ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4 శాతం ఉద్యోగాల బర్తి చేయాలి. వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలి. ఎస్.ఆర్.డి జిఓ ను తక్షణమే ఇవ్వాలి. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్ కల్పించాలి, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తిచేయాలి అని మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ కులాల వారికోసం పోరాటం చేస్తూ వికలాంగులకు వితంతులకు హృదులకు ప్రతి నెల రెండు వందలు పింఛన్ ఉంటే మూడు వేలు పింఛన్ ఇవ్వాలి అని పోరాటం చేస్తే అప్పుడు ఉన్న ప్రభుత్వం దిగివచి మూడు వేలు పెంచడం జరిగింది మొన్నటికీ మొన్న ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిపెస్టో లో వికలాంగులకు ఆరువేలు పించను ఇస్తాను అని మాట ఇచ్చి ఇంత వరకు దానిగురించి మాట్లాడడం లేదు తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు 6000వేలు పింఛన్ పెంచాలలి లేని యడల ఆగస్టు 13 రోజున హైదరాబాద్ రాజనిలో లక్షలాది వికలాంగులతో ప్రజలతో మహా గర్జన సభ జరుగుతుంది 23 రోజున ములుగు లో మంద కృష్ణ మాదిగ వస్తున్నారు మీటింగ్ ఉన్నది ప్రతి ఒక్క వికలాంగు వితంతువు హృదులు అధిక సంఖ్యలో వచ్చి వికలాంగుల మహా గర్జన సభను విజయవంతం చేయాలి ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు వావిలాల స్వామి మాదిగ గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఎంపెల్లి శంకర్ మాదిగ జిల్లా ఉపాధ్యాక్షలు గాందెర్ల నర్సింహారావు గాజుల ఈశ్వరయ్య మండల నాయకులు వెంక్కన్న బుచ్చయ్య తదితరులు పాలుగోన్నారు.

# గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా నిలువలు

## -నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*

రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా నిలువలు ఉన్నాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం నర్సంపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, సహకార, రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ంసదర్భ:గా యూరియా కొరత రైతులు పడుతున్న ఇబ్బందులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా సరఫరా ఉందని, రైతులు ఆందోళన చెందోద్దని తెలియజేశారు. సహకార సంఘం వ్యవసాయ శాఖ రెవిన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి డీలర్ల నుండి రైతులకు యూరియా ఎరువులు పంపిణి జరిగేలా చూడాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీ పర్యవేక్షణ లోపం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రతిపక్షాలు అల్పసంతోషంతో రైతులను రెచ్చగొడుతూ పత్రికల్లో ప్రకటణ కోసం హడావుడి చేస్తున్నారని అన్నారు. రైతులు కూడా జాగ్రత్తగా ఎరువులను వాడుకోవాలని, అధిక మోతాదులో యూరియాను వినియోగించకుండా తగిన మోతాదులో వాడాలని సూచించారు.

# బీసీ విద్యార్థులపై ఎందుకూ వివక్ష..?

## - బీసీజాక్ రాష్ట్రచైర్మన్ డాక్టర్ తిరునహరిశేషు



*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 19 ప్రభాతవార్త :*

పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం కింద విదేశాలకిపంపే బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచకుండా బిసి విద్యార్థులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివక్ష చూపుతున్నారని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ వ్రాస్తూ పూలేవిదేశీ విద్యాజ్యోతి పథకంక్రింద ప్రతీసంవత్సరం విదేశాలకుపంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300నుండి 800కు పెంచే ప్రతిపాదిత ఫైల్ బిసిసంక్షేమ శాఖ నుండి పదినెలల క్రితమే సీఎంఓ వచ్చినా ఆఫైల్‌పై సంతకం పెట్టకుండా ముఖ్యమంత్రి ఎందుకు తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. విదేశాలకు వెళ్లే ఎస్సీ విద్యార్థుల సంఖ్య 210 నుంచి 500కు పెంచటాన్ని ఆహ్వానిస్తున్నాం కానీ బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచకపోవటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పూలే విదేశీ విద్యాజ్యోతి పథకంకింద విదేశాలకు వెళ్లే బిసి విద్యార్థులు 1:20నిష్పత్తిలో పోటీ పడుతున్న నేపథ్యంలో బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచకుండా ప్రభుత్వము బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తుందని అభిప్రాయపడ్డారు. కులగణనపైన 42శాతం రిజర్వేషన్ల పైన గంభీరమైన ఉపన్యాసాలు ఇచ్చే ముఖ్యమంత్రి బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్యను పెంచకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తూ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీ విద్యార్థులను విదేశాలకు పంపే సంఖ్యను పెంచే ఫైలుపై ముఖ్యమంత్రి సంతకం చేయకపోతే ముఖ్యమంత్రి వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో ప్రస్తావించారు.

# ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

## - కేయూ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య సమ్మయ్య



*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 19 ప్రభాతవార్త :*

డ్రగ్స్ అండ్ కాస్మాటిక్ యాక్ట్ పరిరక్షణలో అందరూ పనిచేయాలని, ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఫార్మసిస్టు సర్టిఫికెట్‌ను కిరాయికి ఇవ్వద్దు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు అని కేయూ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య సమ్మయ్య తెలిపారు. ముఖ్య అతిథి ఆచార్య డాక్టర్ వి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫార్మా.డీ విద్యార్థిని విద్యార్థులు డాక్టర్కు, పేషెంట్లకు, నర్సులకు శానిటేషన్కు వారధిగా పని చేస్తారని, క్లినికల్ ఫార్మసిస్ట్ సేవలు భారతదేశానికి అవసరమని తెలిపారు. రైట్ మెడిసిన్ రైట్ పర్సన్కు, రైట్ టైంలో అందించినచో మంచిఫలితం ఉంటుందని, వాటి యొక్క పనితీరును అవి కలిగించే ఫలితములను దుష్ఫలితాలను వివరించారు. ప్రిస్క్రిప్షన్ ద్వారా ఎదురయ్యే తప్పిదములు ఎలా గుర్తుపట్టాలి, ఆ తప్పిదములు జరగకుండా ఉండాలంటే మందులపైన ఫార్మసిస్టుకు సంపూర్ణమైన జ్ఞానాన్ని కలిగి ఉండాలని, అలా కలిగి ఉన్నచో పేషంటు పైన వచ్చే దుష్ఫలితాలను అరికట్టవచ్చని, అవి ఏలా అరికట్టాలో వివరంగా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. కేర్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకల్లో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.సుధీర్ కుమార్, డాక్టర్ జగదీష్‌బాబు న్యూరో సైకియాట్రిస్ట్ పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రెసిడెంట్ జైపాల్‌రెడ్డి, డాక్టర్ జగదీష్ బాబు, ఆచార్య కృష్ణవేణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, డాక్టర్ రవికిష్ణ, డాక్టర్ రమ్య, స్నిగ్ధ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వార్డు మెంబర్

*నల్లబెల్లి, జులై 19, ప్రభాతవార్త*

నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ఒకటవ వార్డు మెంబర్ పరికి నవీన్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# గీతాంజలి డీజీలో బోనాల సంబరాలు

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*



పట్టణంలోని గీతాంజలి డీజీ ప్రైమరీ స్కూల్‌లో తెలంగాణ రాష్ట్ర ఉత్సవమైన బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పల్లకి పాటలు, కోలాటాలు, పోతరాజుల వేషధారణ వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మిధున్ పి.ఎం సౌజన్యరావులు మాట్లాడుతూ బోనాల పండుగ అనేది మన సాంప్రదాయ వారసత్వానికి నిదర్శనమని చిన్న పిల్లల్లో పర్యావరణం పట్ల గౌరవం, సాంస్కృతిక విలువలు నేర్పించటానికి ఇది ఉత్తమమైన అవకాశమని పేర్కొన్నారు. డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ బోనాలు మనం దైవానికి కృతజ్ఞతలు చెప్పే పండుగ సమాజంలో ఐక్యత సాంప్రదాయాలు పరిరక్షణ చాలా ముఖ్యమైనదని, మన పిల్లలు ఈ పండుగల ద్వారా తమ మూలాలను గుర్తుంచుకొని గొప్ప భవిష్యత్తు కోసం ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా అందించిన ఎమ్మెల్యే

*నెక్కొండ, జులై 19, ప్రభాతవార్త*



మండలంలోని అలంకానిపేట గ్రామానికి చెందిన చీకటి యాకయ్య గత సంవత్సరం సద్దుల బతుకమ్మరోజున ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి మృతిచెందగా వారి కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా 5లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, నెక్కొండ తహసీల్దార్ రాజ్‌కుమార్, మండల ప్రజాప్రతినిధులు డీఈ పీ.తిరుపతి, ఏడీఈ శ్రీధర్, ఏఈ చిరంజీవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షురాలు రాంపెల్లి శ్రవణ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇడంపాక ప్రకాశం, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆకుల ఉప్పలయ్యలు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ విద్యార్థులకు పుస్తకాల పంపిణి

*నల్లబెల్లి, జులై 19, ప్రభాతవార్త*

మండలంలోని నాగరాజుపల్లి గ్రామ పరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాసవిక్లబ్ వరంగల్ సెక్రటరి వారి సౌజన్యంతో విద్యార్థులకు వాసవిక్లబ్ వరంగల్ సెక్రటరి సౌజన్యంతో ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణకంటా రామ్మూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఏపీపీసీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, గ్రామ మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, మాజీ ఎంపిటిసి ఏడాకుల రవీందర్, మామిండ్ల వీరయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఆసం చంద్రమౌళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఏపీపీసీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలోని తమ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపించిన వాసవి క్లబ్ వరంగల్ సెంట్రల్‌కి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు కూనమల్ల రాజన్‌బాబు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# క్రీడాకారుల శిక్షణ కేంద్ర బలోపేతానికి చర్యలు చేపట్టండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ఇండోర్ స్టేడియంలో క్షేత్రస్థాయి లో పర్యటించిన కమిషనర్**

**ఎంజీఎం లో ఎస్ టి పి ప్లాంట్ పనితీరు పరిశీలన**



*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

క్రీడాకారుల కు వివిధ క్రీడాంశాల్లో అందించే శిక్షణ కేంద్రాన్ని బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల ఇండోర్ స్టేడియం తో పాటు ఎంజీఎం లో కొనసాగుతున్న ఎస్ టి పి కేంద్రాన్ని కమిషనర్ శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇండోర్ స్టేడియం ను సందర్శించి షటిల్ కోర్టులు, జిమ్ సెంటర్ , టేబుల్ టెన్నిస్ కోర్టు లను పరిశీలించి శిక్షణ అందిస్తున్న క్రీడలను డి ఎఫ్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు స్టేడియం లో ఎంతమంది క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు, ఎంత రుసుము చెల్లిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మరింత శిక్షణ పొందే క్రీడాకారుల సంఖ్యను పెంచి బలోపేతం చేయాలని కమిషనర్ సూచించారు. ఆయా క్రీడలలో శిక్షణ ఇవ్వడానికి శిక్షకులను (కోచ్ లు) నియమించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ డి ఎఫ్ ఓ ను ఆదేశించారు. అనంతరం ఎంజీఎం లో 750 కే ఎల్.డి.సామర్ధం తో నిర్వహిస్తున్న మురికి నీటి శుద్దీకరణ కేంద్రాన్ని( ఎస్ టి పి) ప్రత్యక్షంగా పరిశీలించి మురికి.నీటి శుద్దీకరణ ప్రక్రియను నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా నీటి సేకరణ విధానం తోపాటు శుద్దీకరణ ప్రక్రియ ను కమిషనర్ పరిశీలించారు. ప్లానిటోరియం లో కొనసాగుతున్న పునరుద్ధరణ సుందరీకరణ పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ శంకర్ లింగం ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ డి ఈ లు రాజ్ కుమార్ రాగి శ్రీకాంత్ ఏ ఈ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కిల్ కార్యాలయ భవనానికి మరమత్తులు చేపట్టండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**కాజీపేట సర్కిల్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీలు**

**సర్కిల్ పరిధి లో బకాయి ఉన్న రూ.28 కోట్లు వసూలు చేయాలని ఆదేశం**



*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఖాజీపేట సర్కిల్ కార్యాలయ భవనానికి మరమత్తులు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగర పరిధి లోని ఖాజీపేట సర్కిల్ కార్యాలయం లో మేయర్ ఆకస్మికం గా తనిఖీ లు నిర్వహించి వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పని తీరును అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా టౌన్ ప్లానింగ్, శానిటేషన్, పన్ను విభాగల తో పాటు బల్దియా అద్దెకు ఇచ్చిన సముదాయ భవనాలు, ఆధార్ కేంద్రం, హెల్త్ సెంటర్, క్యాంటీన్ లను సందర్శించి ఆయా విభాగాలు నిర్వహిస్తున్న విధుల తీరును మేయర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశీలించడం జరిగిందని కార్యాలయానికి సంబంధించిన పై ఫ్లోరింగ్ ను వాటర్ ప్రుఫింగ్ చేయాలని, కాజీపేట సర్కిల్ ఆఫీస్ తో పాటు ఇతర సర్కిల్ కార్యాలయాల్లో మరుగుదొడ్ల మరమ్మతులు, నిర్వహణ చేపట్టాలని , సర్కిల్ కార్యాలయం నందు మూడు అద్దె భవనాలు పై కోర్టు కేసులను త్వరితంగా పరిష్కరించేలా లీగల్ గా చర్యలు చేపట్టాలని, మిగతా 5 షెటర్ల కు యాక్షన్ లు పిలవాలని కాజీపేట సర్కిల్ కార్యాలయ పరిధిలో రూ. 28 కోట్ల నల్లా బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని ఇందుకోసం నియమించిన బృందాలు నెల రోజుల్లో రూ. 10 కోట్లు వసూలు చేసేలా ప్రణాళిక లు రచించి నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని డిప్యూటీ కమిషనర్ ను ఆదేశించారు. , రెసిడెన్షియల్ నల్లా లుగా అనుమతులు పొంది కమర్షియల్ గా వినియోగిస్తున్న వారిని గుర్తించి వాటికి పన్నులు పునః సమీక్షి ంచాలని ఈ సందర్భం గా మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఏ సి పి ప్రశాంత్ ఈ ఈ రవికుమార్ ఎల్ ఓ శ్రీనివాస్ డి ఈ సారంగం టి పి ఎస్ రోజా రెడ్డి సుమన ఏ ఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హాస్టల్ లో వసతులను పరిశీలించిన కలెక్టర్**



*జులై 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

హనుమకొండ పలివేల్పుల రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల వరంగల్ వెస్ట్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లోని తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. ఐదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులతో మాట్లాడారు. వెల్ నెస్ సెంటర్ తో పాటు కిచెన్, డైనింగ్ హాలును పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిలువ చేసిన బియ్యం, కూరగాయలు, ఇతర వంట పదార్థాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వంట చేస్తున్న కార్మికులతోనూ కలెక్టర్ మాట్లాడారు. టాయిలెట్స్ బ్లాక్ తో పాటు పాఠశాల పరిశుభ్రతను పరిశీలించారు. ప్రొవిజన్స్ ఎక్కడి నుంచి వస్తాయని, ఎలా ఇండెంట్ నమోదు చేస్తారని కలెక్టర్ ఆరా తీశారు. కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి విద్యార్థినులకు ఏ విధంగా ఉపయోగపడుతుందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో ఏర్పాటుచేసిన ఫోన్ సౌకర్యాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఐదో తరగతిలో చేరిన విద్యార్థినుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్ లోని సౌకర్యాలు, సదుపాయాలను గురించి ప్రిన్సిపల్ సుభాషిణి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## ఎస్ఆర్స్కూల్ లో బోనాల పండగ వేడుకలు

*నడికూడ, జులై 19,ప్రభాతావార్త:*




పరకాల పట్టణంలో ఎస్ ఆర్ స్కూల్ లో బోనాల పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ లో బోనాల పండగ అత్యంత సంప్రదాయమని, చదువుతో పాటు విద్యార్థి, విద్యార్థులకు మన సాంస్కృతి కార్యక్రమాలు కూడా నేర్పే ఉద్దేశ్యంతో స్కూల్ ల్ బోనాల పండగ వేడుకలు నిర్వహించినట్టు స్కూల్ ప్రిన్సిపాల్ విజయశ్రీ తెలిపారు. స్కూల్ లో ప్రిన్సిపాల్ మరియు స్టాఫ్ అమ్మవారికి బోనాలు సమర్పించి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థి, విద్యార్థినీలు శివసత్తులు, పోతరాజుల వేశాదారణలతో అలరించారు. తెలంగాణ సాంస్కృతిని కనబరిచేలా పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రతన్ స్కూల్ టీచర్స్, స్టాఫ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి అన్నారు. హనుమకొండ కె యూ డబ్బాల్ హనుమాన్ నగర్ లో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సఖి వన్ స్టాప్ సెంటర్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని ఐదు రకాల సేవలు కౌన్సిలింగ్ సహాయం, న్యాయ, వైద్య, పోలీస్, తాత్కాలికవసతి ఇలా ఐదు రకాల సేవలు గురించి వివరించారు సఖి సెంటర్ 24 గంటలు పనిచేస్తుందని సమస్య ఉన్న మహిళలు 181 మహిళ హెల్ప్ లైన్, చైల్డ్ లైన్ నెంబర్ 1098, 0870 2452112 ,7382983088 అను నెంబర్లకు కాల్ చేసి బాధిత మహిళలు సహాయం పొందవచ్చు నన్నారు ఈ కార్యక్రమంలో సీసీలు, వి వో ఏ,సఖి కేసు వర్కర్ అనూష , తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామికి వెండి నామాలు సమర్పించిన ఆకుల నారాయణ దంపతులు

*మహబూబాబాద్ అగ్రికల్చర్19. ప్రభాత వార్త :*



మహబూబాబాద్ మండలం ముడుపుగల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయ లోని వెంకటేశ్వర స్వామికి కేసముద్రం మండలం తాళ్ల పూస పల్లి గ్రామానికి చెందిన ఆకుల నారాయణ, అలివేలు దంపతులు శనివారం వెండి నామాలను కుటుంబ సభ్యులతో కలిసి సమర్పించారు. ఆలయ చైర్మన్ యాస వెంకట్ రెడ్డి, తిప్పిరి శెట్టిప్రసాద్, ఆకుల కృష్ణ, గుట్టు పరమేశ్వర్, ఆకుల నవీన్ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

# గొప్పలుచెప్పుకోవడం టీఆర్ఎస్ నాయకులు మానుకోవాలి

**- పదేళ్ల పాలనలో ఎన్నిడబుల్‌బెడ్‌రూంలు ఇచ్చారు**
**- కాంగ్రెస్‌పార్టీ నాయకులను విమర్శించడం సిగ్గుచేటు**
**- మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్**



*జనగామ టౌన్, జూలై 19 ప్రభాతవార్త :*
గత పదేళ్ల టీఆర్ఎస్ పార్టీ జనగామ మండలంలో ఎన్ని డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చారో.. ఎన్ని మంజూరు చేశారో తెలుపాలని, అదేవిధంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులకు డబుల్ బెడ్‌రూంలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాల్సిన అవసరం ఉందని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు జనగామ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు రావడం చాలా సంతోషకరం అన్నారు. జనగామ మండలంలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం చలవేనని, ఈవిషయం లబ్ధిదారులు ఎవరుకూడా మరిచిపోవద్దన్నారు. గత పదేళ్ల నుంచి నాటి టీఆర్ఎస్‌పార్టీ జనగామ మండలంలో ఎన్నిడబుల్ బెడ్‌రూంలు ఇచ్చారని, ఎన్ని మంజూరు చేశారో తెలియచేయాలన్నారు. అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్న ఆనాటి కాంగ్రెస్‌పార్టీ నాయకులకు డబుల్‌బెడ్‌రూంలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీలకు అతీతంగా ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యేలకు కూడా వారికోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసిన చరిత్ర ఈ ప్రజాప్రభుత్వంది అన్నారు. అంతేగాని మేమేదో మంజూరుచేశామని గొప్పలు చెప్పుకోవడం బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. ఈనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, మహిళలకు ఉచిత బస్సు, గ్యాస్‌సబ్సిడీ, ఉచిత కరెంటుతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి అందిస్తుంటే బీఆర్ఎస్‌పార్టీ నాయకులు కాంగ్రెస్‌పార్టీ నాయకులను విమర్శించడం సిగ్గుచేటని ఎద్దేవాచేశారు. ధైర్యం ఉంటే గత పదేళ్లలో జనగామ మండలంలో ఎన్ని డబుల్ బెడ్‌రూంలు పూర్తయ్యాయో, ఎంతమంది అందులో నివాసం ఉంటున్నారో తెలుపాలని, ఎంతమందికి రేషన్‌కార్డులు ఇచ్చారో, ఎంతమందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారో తెలుపాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బడికే కృష్ణ స్వామీ, మాజీ ఎంపిటిసి తుపాకుల రాములు, మాజీ సర్పంచ్‌లు బైరగోని చంద్రం, గుండా శ్రీలత శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గొలుసుల దుర్గేష్, ఆనంద్, శామీర్‌పేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చడగొండ కృష్ణరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్, రాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని ఆకస్మికంగా సందర్శించిన అదనపు కలెక్టర్



*బచ్చన్నపేట, జూలై 19 ప్రభాతవార్త :*
శనివారం బచ్చన్నపేట మండలంలోని కేజీబీవీని జిల్లా విద్యాశాఖ అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షించారు. వంటగదిని సందర్శించి విద్యార్థుల కొరకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. వండిన వెంటనే వేడి పదార్థాలను పిల్లలకు పెట్టించాలన్నారు. అదేవిధంగా త్రాగునీరు కూడా వేడి చేసి చల్లార్చిన నీటిని విద్యార్థులకు ఇవ్వాలన్నారు. విద్యార్థులు భోజనం చేసే డైనింగ్ హాల్ను పరిశీలించారు. ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నాణ్యమైన తాజాగా వండిన భోజనాన్ని విద్యార్థులకు పెట్టాలన్నారు. భోజనానికి వినియోగించే వస్తువులు కూడా నాణ్యమైన తప్పించుకోవాలని తాజా కాయగూరలను వినియోగించాలన్నారు. విద్యార్థినుల కొరకు ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి మందులు పరిశీలించారు. పాము, కుక్కకాటు మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రాత్రి వేళలో విద్యార్థినులను ఎట్టి పరిస్థితుల్లో బయటకు వెళ్ళనీయరాదని అన్నారు. విద్యార్థులు వారిఆరోగ్యంపై ఏమాత్రం సందేహమున్న వైద్య సిబ్బందికి తెలియజేసి తక్షణం వైద్యం పొందాలన్నారు. అనంతరం వనమహోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కను నాటి విద్యార్థినిలకు స్ఫూర్తిని కలిగించారు. అనంతరం అదే మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని అన్ని రకాల మందులు వైద్యశాలలో ముందస్తుగా ఉంచుకోవాలన్నారు. అవుట్ పేషంట్ల రిజిస్టర్ను పరిశీలించారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకుని అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, జిల్లా బాలికల పర్యవేక్షణ అధికారి గౌసియా బేగం, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, డాక్టర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది మోడల్‌స్కూల్లో నో బ్యాగ్‌డే సెలబ్రేషన్స్



*రఘునాథపల్లి, జూలై 19 ప్రభాతవార్త :*
రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంవత్సరంలో ప్రతీనెల మూడవ శనివారం రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో నో బ్యాగ్ డేగా పాటించాలని తలపెట్టిన సందర్భంగా రఘునాథపల్లి మండలం వెల్ది మోడల్ స్కూల్లో నో బ్యాగ్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. శనివారం పిల్లలందరూ బ్యాగులు, పుస్తకాలు లేకుండా పాఠశాలకు హాజరయ్యారు. ఉదయం పూట ఆయా తరగతి ఉపాధ్యాయులు పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం వ్యాయామ ఉపాధ్యాయులు మారపాక రాజయ్య, సానబోయిన వాసుదేవ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. తదనంతరం పాఠశాల నో బ్యాగ్ డే ఇంచార్జ్ కందగట్ల గణేష్ పాఠశాల విద్యార్థులని బ్లూ, గ్రీన్, రెడ్, ఎల్లో గ్రూపులుగా విభజించి, క్విజ్ పోటీ నిర్వహించారు. పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ మల్లం శ్రీధర్ ప్రతి మూడవ శనివారం నో బ్యాగ్ డే జరుపుకోవడం వలన పిల్లలకి చదువుతోపాటు ఆటలు, పాటలు సహవిద్య అంశాలపై అవగాహన పెరుగుతుందన్నారు. విజేతలకి బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రమదేవి, విజయ, కట్ట రాజు, దారం శ్రీను, కోమటి మోహన్రావు, తుమ్మ రవి, షహనా సుల్తానా పాలకుర్తి వినీల, శశి కుమారి, మాలతి, లలిత, తొండ రామకృష్ణ స్వామి, రేణుక, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



*నర్మెట, జూలై 19 ప్రభాతవార్త :*
సమాజం కోసం ప్రతీఒక్కరు పాటుపడాలని లైన్ ఇన్స్పెక్టర్ భూక్య బాలునాయక్ అన్నారు. వెల్దండ ఉన్నత పాఠశాలలో నోబ్యాక్ డేను పురస్కరించుకొని శనివారం హెచ్ఎం అంజిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. విద్యుత్ ఉత్పత్తి నుండి వినియోగం వరకు వ్యవస్థ ఎలా పనిచేస్తుందో వాడకం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రమాద నివారణకు అనుసరించాల్సిన మార్గదర్శకాలను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సమీపించినందున ఇళ్లల్లో బట్టలు ఆరవేసే దండాలను కరెంటు తీగలను వాడరాదని, విద్యుత్ స్తంభాల కింద ట్రాన్స్ఫార్మర్ల వద్ద నిలబడరాదని, చెట్లకింద సైతం జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో లైన్మెన్ కొలెపాక వెంకటయ్య, అసిస్టెంట్ లైన్మెన్లు మోతె రాజేందర్, శ్రీకాంత్, మోహన్, హేమంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## తెలంగాణక్రీడా సంబరాలు



*జనగామ టౌన్, జూలై 19 ప్రభాతవార్త :*
జనగామ జిల్లా కేంద్రం మినీ స్టేడియంలో శనివారం సోషల్ వాయిస్ ఫౌండేషన్ తెలంగాణ క్రీడ సంబరాల పేరుతో క్రీడా పోటీలను మంగళంపల్లి రాజు అధ్యక్షతన ప్రారంభించింది. ఈరోజు వాలీబాల్, త్రోబాల్ పోటీలు నిర్వహించగా, ఈ కార్యక్రమాన్ని జనగామ ప్రజావైద్యులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ ప్రీతి దయాల్ హాజరై ప్రారంభించారు. అనంతరంవారు మాటాలనడుతూ క్రీడలవల్ల విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఎదిగి జీవితంలో గొప్పలక్ష్యాలను సాధిస్తారని తెలిపారు. పాఠశాల విద్యార్థులు సమయం ఉన్నప్పుడు సెల్ ఫోన్లను పక్కకు పెట్టి క్రీడలకు క్రీడలకు సమయాన్ని కేటాయించాలని తెలిపారు. 8పాఠశాలల విద్యార్థులు పాల్గొని మొదటి విభాగంలో వాలీబాల్‌లో సెయింట్ మేరీస్ హై స్కూల్, త్రోబాల్లో స్కాలర్స్ హైస్కూల్ విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కేయూ జేఏసీ నాయకులు సుభాష్, ఓయు జెఏసి నాయకులు కరుణాకర్, బిఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్, నల్ల రాహుల్, సోషల్ వాయిస్ ఫౌండేషన్ సభ్యులు తుంగ కౌశిక్, బిట్ల చిన్న, మునిగే సురేష్, నరసింహ భాస్కర్, శరత్, ప్రవీణ్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారి అంబికా సోని తనిఖీలు



*బచ్చన్నపేట, జూలై 19 ప్రభాతవార్త :*
జనగామ జిల్లా వ్యవసాయ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ అంబికా సోని మండలంలోని ఎరువుల దుకాణలలో, పలు పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శనివారం జిల్లా వ్యవసాయ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ అంబికాసోని బచ్చన్నపేట మండలంలోని వివిధ స్కూల్లో పర్యటించి మధ్యాహ్న భోజన పథకం నాణ్యత వివరాలను పరిశీలించారు. అదేవిధంగా పోచన్నపేట హైస్కూల్ బచ్చన్నపేటలోని మోడల్ స్కూల్, కస్తూర్బా స్కూలు తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సూచనలు అందించారు. మండలకేంద్రంలోని మనగ్రోమోర్ కేంద్రం, శివశంకర్ ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసి స్టాకు వివరాలను అప్డేట్ చేసుకొనీ వ్యవసాయ అధికారికి సమర్పించవలసిందిగా ఆదేశించారు. అనంతరం మోడల్ స్కూల్లో మొక్కలు నాటారు.

## భూతగదాలతో ఇరువర్గాల ఘర్షణ... ఒకరికి గాయాలు

*బచ్చన్నపేట, జూలై 19 ప్రభాతవార్త :*



భూతగదాలతో ఇరువర్గాల ఘర్షణతో ఒకరికి గాయాలైయిన సంఘటన మండలంలోని కొడవటూర్లో శనివారం చోటు చేసుకుంది. శ్రీశైలం కుటుంబ సభ్యుల ఫిర్యాదు ప్రకారం మల్లం శ్రీశైలం తన వ్యవసాయ బావి పక్కనే ఉన్న మల్లం శ్రీహరి గత కొద్దిరోజుల నుంచి భూవివాదం జరుగుతుంది. శనివారం శ్రీశైలం తన పొలందున్ను క్రమంలో ఇద్దరికి ఘర్షణతో శ్రీశైలంపై కత్తితో దాడి చేయగా ఆయనకు గాయాలైయ్యాయి. గమనించిన రైతులు ఆయనను బచ్చన్నపేట కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌కు తరలించి చికిత్స అందించారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడం సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హమీద్ తెలిపారు.

# విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

**-వామపక్ష విద్యార్థి సంఘాలు**

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జులై 23న విద్య సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి ప్రార్థసారథి, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోవడం కారణంగా అధికారాన్ని కోల్పోయిందని, కేసీఆర్‌ను గద్దె దించే పోరాటాల్లో ఈ వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు మేము చేయము పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలు పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్‌రెడ్డి సర్కార్, రెండు సంవత్సరాలు కావోస్తున్న కూడా ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగా కనీసం విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక సమీక్ష నిర్వహించకుండా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకుండా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకుండా ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపుతున్నారన్నారు. ఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి పైస గణేష్, పీడీఎస్‌యు డివిజన్ అధ్యక్షులు రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పవన్, వరుణన, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కిరణ్, క్రాంతి, ప్రవళిక, కళ్యాణి, శ్వేత, రజిని, నాగేంద్ర, గౌతమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు బ్లాక్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

**-జేడిఏ అనురాధ**

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*



ఫర్టిలైజర్ ఫెస్టిసైడ్ షాపు డీలర్లు ఎరువులను బ్లాక్ చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. డీలర్లు ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయించకూడదని అదేవిధంగా రైతులకు తగిన రశీదులు ఇవ్వాలని తెలిపారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని బ్లాక్‌లో విక్రయిస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఆమెతో పాటు స్థానిక ఇంచార్జి వ్యవసాయ అధికారి శశికాంత్, ఏఈవో మెండు అశోక్‌లు ఉన్నారు.

## పోచమ్మ గుడి ఆలయాన్ని కాపాడుకుందాం

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*

పట్టణంలోని పదవ వార్డులో ఉన్న పోచమ్మ ఆలయాన్ని గత పది సంవత్సరాల కాలంగా అభివృద్ధి చేసుకున్నామని ఈ ఆలయాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పదో వార్డు మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ అన్నారు. శనివారం ఆ వార్డులోని పలువురు పెద్దలతో ఆలయ పరిస్థితుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా పద్మప్రసాద్ మాట్లాడుతూ వార్డులోని పోచమ్మ ఆలయం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నదని గుర్తించి పట్టణ ప్రజలందరికి ఉపయోగపడేలా తీర్చిదిద్దామన్నారు. ప్రతి సంవత్సరం ఆలయంలో కార్యక్రమాలు నిర్వహించామని ఆలయం చుట్టు కంపౌండ్ వాలు గేట్లు, బోరు వేయించామన్నారు. ఆలయంలోకి వచ్చే మహిళల సౌకర్యం కోసం స్థలాన్ని మొరం పోసి చదును చేశామన్నారు. ప్రస్తుతం ఆలయం ఉన్న మంచి వాతావరణాన్ని చెడగొట్టడానికి కొంత మంది కుట్రలు చేస్తున్నారని ఇలాంటి వారి కుట్రలను తిప్పి కొట్టి ఆలయాన్నిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

*చెన్నారావుపేట, జులై 19, ప్రభాతవార్త*



మండలంలోని లింగాపురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆ పార్టీ నాయకులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బొక్కల జంపయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతిపట్ల నాయకులు విచారం వ్యక్తం చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి రూ.6500 అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపిపి పురం రాంబాబు, తప్పెట స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పల్లాటి రమేష్, ముదిగొండ చంద్రమౌళి, బాబు, సూరయ్య, నర్సింగం, సునిల్, స్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి

*దుగ్గొండి, జులై 19, ప్రభాతవార్త*

చిన్నపిల్లలకు టీకాలు తప్పకుండా వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో శనివారం వ్యాక్సిన్‌ను పరిశీలించారు. 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు తప్పకుండా వ్యాక్సిన్ వేయిస్తే వ్యాది నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గ్రామాల్లో పిల్లలు తప్పిపోకుండా ప్రతి ఇంటికి వెళ్లి వేయించాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్య పాలు కావద్దన్నారు. కాల్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. అనంతరం బీపీ, షుగర్ మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబయ్య, ఏఎన్ఎం రజిత, సరిత, ఆశాలు నిర్మళ, అంగన్వాడీ టీచర్ భాగ్య, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## బాలాజీ పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*



పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, అక్షర ద స్కూల్‌లో ఘనంగా బోనాల పండగ సంబరాలు నిర్వహించారు. ఈ సంబురాల్లో బాలాజీ విద్యాసంస్థల అధినేత డా.ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ వనజలు పాల్గొని బోనాల పండుగ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఆషాడ మాసంలో తెలంగాణలో బోనాల జాతరలో ప్రజలు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించి జరుపుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బోనాలు ఇంటి వద్ద తయారు చేసుకొని వచ్చారు. మరికొందరు పోతరాజు వేషదారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల సెక్రటరి డా.రాజేశ్వర్‌రెడ్డి, ఎంఈవో సారయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ భవాని, సిఏవో సురేష్, బాలాజీ మహిళా డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ రామ్‌రాజ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూభారతిని తక్షణమే అమల్లోకి తీసుకురావాలి

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*



ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతిని తక్షణమే అమలు చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న అన్నారు. ఆదివారం ఆర్డీవో ద్వారా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అంజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి అమలు చేయకలేకపోవడం మూలంగా రైతులు భూముల సమస్యలు తీవ్రతరం అయ్యాయని, భూభారతి అమలుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. గత 15 ఏళ్లుగా నర్సంపేట పట్టణంలో 111లో సర్వే నెంబర్‌లో పేదలు వేసుకున్న గుడిసెలకు ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ వాసుల కనీస మౌళిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయన్నారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించాలని వారు కోరారు.

## పాతబావిలో పడి మహిళ మృతి

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*

పట్టణంలోని వల్లబ్‌నగర్ వరమ్మతోటలో గల పాడుబడ్డ బావిలో ఓ మహిళా మృతిచెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వల్లబ్‌నగర్ ప్రాంతానికి చెందిన మొలుగూరి భాగ్యమ్మ(65) అనే వృద్దురాలు అనారోగ్యానికి గురై జీవితంపై విరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కొడుకు వేణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ అరుణ్ తెలిపారు.



# విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయండి

భూపాలపల్లి, జూలై 19, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక రావి నారాయణ రెడ్డి భవన్ లో వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు. ప్రవీణ్ కుమార్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ లు మాట్లాడుతూ ఈ నెల జులై 23వ తేదీనా రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ కు పిలుపునివ్వడం జరిగింది అని తెలిపారు. విద్యరంగ సమస్యలు పరిష్కరించడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో ఫీజులను తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్, ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వ స్కూల్ వ్యాన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 23న జరిగే విద్యాసంస్థల బంద్ ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు తల్లిదండ్రులు బందులో పాల్గొని మద్దతు తెలియజేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పొంగంటి రాజేష్, వికాస్, అతుకూరి తిరుపతి, ముద్దమల్ల విష్ణు, హర్షవర్ధన్, నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఆర్‌డీజీ లో ఆషాడ మాస బోనాలు

భూపాలపల్లి, జూలై 19, ప్రభాతవార్త



భూపాలపల్లి ఎస్ఆర్ డీజీ పాఠశాలలో ఘనంగా ఆషాడ మాస బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం కృషి చైతన్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో బోనాల ఉత్సవాలని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. బోనాల పండుగ అనేది తెలంగాణ సంస్కృతిలో ఒక భాగమని ఈ పండగలో సంస్కృతి సాంప్రదాయాల మేలవింపు తో పాటు శాస్త్రీయ దృక్కోణంలో నిర్వహించే పండుగ బోనాల పండుగ అని పేర్కొన్నారు. అలాగే ఈ పండుగకి ఒక చరిత్ర కూడా ఉందని 1813 వ సంవత్సరం హైదరాబాద్ జంట నగరాలలో ప్లేగు వ్యాధి అనే మహమ్మారి వ్యాపించి అనేక వేలమంది మరణించారని, అప్పుడు హైదరాబాద్ కు సంబంధించిన ఒక బెటాలియన్ ఉజ్జయిని మహంకాళి వెళ్లి మహంకాళి అమ్మవారిని ప్రార్థించి హైదరాబాద్ మహానగరంలో ప్లేగు వ్యాధి మహమ్మారి నుండి రక్షి ంచమని అమ్మవారిని వేడుకున్నాడు అలా రక్షి స్తే మహంకాళి దేవాలయాన్ని హైదరాబాదులో కూడా ప్రతిష్టాపిస్తానని వేడుకొన్నాడు. అమ్మవారిని కోరుకున్నట్టుగానే ప్లేగు వ్యాధి హైదరాబాద్ మహానగరంలో మటుమాయం కావడం జరిగింది. అటు తరువాత హైదరాబాద్ మహానగరంలో మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని నెలకొల్పడం జరిగింది. ప్రతి ఆషాడ మాసంలో హైదరాబాద్ మహానగరం తో పాటు తెలంగాణ ప్రాంతంలో మొత్తం బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారని తెలియజేశారు. అసలు బోనం అంటే భోజనమని ఈ బోనాన్ని మట్టి పాత్రలో లేదా ఇత్తడి పాత్రలో వండి ఈ బోనంలో బియ్యం బెల్లం పసుపు ఉపయోగించి ప్రసాదాన్నివండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు . అమ్మవారు పాడి పంటలను ఆయురారోగ్యాన్ని సుఖ సంతోషాన్ని ప్రసాదించేలా వేడుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డప్పు చప్పులతో పోతరాజుల విన్యాసంతో బోనాల పండగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిపిఓ ను కలిసిన గ్రామపంచాయతీ ఉద్యోగులు



భూపాలపల్లి, జూలై 19, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యర్యంలో జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రం ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి, శాలువా తో సన్మానం చేయడం జరిగింది. చిట్యాల మండల గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం కారోబార్ లు అంకం సదానందం, పెండ్లి యుగేందర్, కంచర్ల శంకర్, మోలుగురి రాజు, ఎలాగొండ భద్రయ్య, ఎనగందుల సంపత్, బానోత్ రాకేష్, రతన్ సింగ్,

## అండర్ గ్రౌండ్ గనులను మూసేందుకు కుట్ర

భూపాలపల్లి, జూలై 19, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని బాతల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి టీఎస్ యుఎస్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా 21 అండర్ గ్రౌండ్ లో నడుస్తున్నాయి. గత మూడు సంవత్సరాల కాలం నుండి సింగరేణి అధికారులు అండర్ గ్రౌండ్ గనులు లాస్ లో నడుస్తున్నాయని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశం అండర్ గ్రౌండ్ బొగ్గు గనులను లాసు చూపించి భవిష్యత్తులో ఓపెన్ కాస్ట్ గనులుగా మార్చే కుట్ర జరుగుతుందని కార్మిక వర్గం ఆందోళన గురవుతున్నారని అన్నారు. గత నాలుగు నెలల క్రితం బలరాం నాయక్ సింగరేణికి నూతనంగా సింగరేణి డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులలో పర్యటించిన సందర్భంగా అండర్ గ్రౌండ్ గనులు లాస్ లో నడుస్తున్నాయి. అధిక బొగ్గు ఉత్పత్తి చేయాలంటే ఏం చేయాలని కార్మికులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇట్టి విషయంలో కార్మికులు క్లుప్తంగా డైరెక్టర్ కు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చెప్పడం జరిగింది. యంత్రాలు పాతబడి పోయాయని, కొత్త యంత్రాలను సప్లై చేయాలని యంత్రాలకు సంబంధించిన స్పేర్ పార్ట్స్ నాసిరకం సప్లై చేస్తున్నారు. అండర్ గ్రౌండ్ గనులకు స్టవింగ్ కోసం ఇసుక సప్లై కావడంలేదని ట్రబ్బులు తక్కువగా ఉన్నాయని కొత్త ట్రబుల్ సప్లై చేయాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు సంబంధించిన పనిముట్లు కూడ నాసిరకం సప్లై చేస్తున్నారని, అనేక సమస్యలు డైరెక్టర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇట్టి సమస్యలు అన్ని త్వరలో పరిష్కరిస్తామని చెప్పిన డైరెక్టర్ గారు నాలుగు నెలల సమయం గడిచినప్పటికీ ఇప్పటివరకు పట్టించుకోకపోవడంలో అంతరాయం ఏమిటి ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థకు కోట్లాది రూపాయల లాభాలు వస్తున్నాయని, అండర్ గ్రౌండ్ గనుల ను కంపెనీ ఎందుకు పట్టించుకోవడం లేదనీ అన్నారు. అంటే భవిష్యత్తులో అండర్ గ్రౌండ్ గనులు అన్నిటిని కూడా ఓపెన్ కాస్ట్ గనులుగా మార్చే కుట్ర జరుగుతుందని, ఇప్పటికే ఉత్తర తెలంగాణలో 9 ఓపెన్ కాస్ట్ గనుల తోటి బొందల గడ్డలుగా తయారైంది. పూర్తిస్థాయిలో అండర్ గ్రౌండ్ గనులు బంద్ చేసి ఓపెన్ కాస్ట్ గనులు తవ్వితే భవిష్యత్తులో భావితరాలకు ఉపాధి అవకాశాలు లేకుండా పోతాయని ఉత్తర తెలంగాణ ఎడారిగా మారుతుందని, రాష్ట్రప్రభుత్వం కంపెనీ ఇలాంటి ఆలోచనలను మానుకొని అండర్ గ్రౌండ్ గనులను పూర్తిస్థాయిలో నడపాలని భవిష్యత్తులో కూడా ఓపెన్ కాస్ట్ గనులు తీయకుండా నూతనంగా అండర్ గ్రౌండ్ గనులు తవ్వి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని గట్టయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని ,కంపెనీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాదరెడ్డి, నామాల శ్రీనివాస్, రాళ్ల బండి బాబు, జయశంకర్, ఎండి సాజిత్, యుగేందర్, నరసింహారెడ్డి, లక్షీ ్మనారాయణ, రవితదితరులు పాల్గొన్నారు




జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



## చలో గన్‌పార్క్‌ను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, జూలై19, ప్రభాతవార్త

ఈనెల 22న చేపట్టిన చలో గన్‌పార్క్‌ను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఉద్యమకారుల ఫోరం నాయకులు మందల రవీందర్‌రెడ్డి కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రేస్ పార్టీ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ దగ్గరలోని గన్‌పార్క్‌కు ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ప్రతి ఉద్యమకారునికి గుర్తించడానికి ఒక ప్రత్యేక కమిటీని వేయాలని, ప్రతి ఉద్యమకారునికి 250 గజాల స్థలం కేటాయించాలని, జార్ఖండ్ తరహాలో ప్రతినెల 25 వేల పెన్షన్ అందజేయాలని, ఉచిత బస్, రైల్వే పాస్ ఇవ్వాలని, పదివేల కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## పాఠశాల విద్యార్థులకు కామిక్ రైటింగ్ పోటీలు

భూపాలపల్లి, జూలై 19, ప్రభాతవార్త



ప్రపంచ జనాభా దినోత్సవం ను పురస్కరించుకొని రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ సంస్థ ఆదేశానుసారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈరోజు అన్ని యజమాన్య పాఠశాలల విద్యార్థులకు కామిక్ రైటింగ్ సంబంధించి జిల్లా స్థాయిలో భూపాలపల్లి ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించడం జరిగింది. చాలా ఆలస్యం కాకముందే వద్దు అని చెప్పు (మాదక ద్రవ్య దుర్వినియోగం వ్యసనంలో పడకుండా ఉండడానికి ముందస్తు తిరస్కరణ మరియు అవగాహనను నొక్కి చెప్పడం) అనే నినాదంతో విద్యార్థులకు పోటీని నిర్వహించడం జరిగింది ఈ పోటీలో 35 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ పోటీలను ఆంగ్లం, తెలుగు మరియు ఉర్దూ భాషలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రథమ బహుమతిని మహమ్మద్ ఫిర్దోస్ జడ్.పి.హెచ్.ఎస్ భూపాలపల్లి పాఠశాల కు ద్వితీయ బహుమతి శివగ్రిష్మా ములుగు పల్లి ఉన్నత పాఠశాల మహాముత్తారం మండలం వారికి మరియు తృతీయ బహుమతి మాము నూరి నమాన్ జూకల్లు ఉన్నత పాఠశాల చిట్యాల మండలం వారు పొందారు. ప్రథమ బహుమతి సాధించిన వారికి నగదు బహుమతిగా 500 రూపాయలు ద్వితీయ బహుమతి సాధించిన వారికి నగదు 300 రూపాయలు, తృతీయ బహుమతిగా 200 రూపాయల నగదును జిల్లా మానిటరింగ్ అధికారి కాగిత లక్ష ్మణ్, మండల విద్యాశాఖ అధికారి అజ్మీర దేవా చేతుల మీదుగా నగదు బహుమతులను అందించడం జరిగింది . ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన హాస్య చిత్రాలను రాష్ట్ర విద్య శిక్షణ పరిశోధన సంస్థకు పంపించడం జరిగింది వాటిని మ్యాగజైన్ రూపంలో ముద్రించడం జరుగుతుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాగిత లక్ష ్మణ్ గారు అన్నారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారి అజ్మీర దేవా, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంజీఎం పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

### ప్రత్యేక వేషధారణలో విద్యార్థులు

గణపురం జూలై 19 ప్రభాత వార్త

మండలంలోని ఎంజీఎం పాఠశాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు . బోనాలు పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా విద్యార్థిని విద్యార్థులు బోనాలకుండలకు రంగురంగుల వస్త్రాలతో, పూలతో, వేపాకులు, పసుపు, కుంకుమలతో అలంకరణ చేసి పోతరాజుల విన్యాసాలతో డోలు వాయిద్యాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ ఊరేగింపుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ బోనాలు అంటే భోజనం అని అమ్మవారికి నైవేద్యంగా ప్రత్యేక వంటలు చేసి దేవాలయాలకు ఊరేగింపుగా వెళ్లడం తెలంగాణ ప్రజల ముఖ్యమైన ఆచారమని ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా, వర్షాభావ పరిస్థితులు కలిగే విధంగా అమ్మవారిని వేడుకోవడం సాంప్రదాయమని ఈ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం ముఖ్య ఉద్ద్యేశ్యం అని పేర్కొన్నారు. డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండలంలో సంక్షేమ హాస్టల్స్ ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు

*బయ్యారం,ప్రభాత వార్త, జులై 19.*

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం బయ్యారం మండలంలో గల ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్,ఇర్సులాపురం గిరిజన సంక్షేమ వసతి హాస్టల్, పిఎంఎచ్ బాయ్స్,గర్ల్స్ హాస్టల్ నీ బయ్యారం మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్,బయ్యారం తహశీల్దార్ నాగరాజు,ఎంపీడిఓ విజయలక్ష్మి శ్రీ శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు.ముందుగా ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించి అన్ని విభాగాలను నిశితంగా





పరిశీలించారు.కిచెన్,డార్మెటరీ, స్టోర్ రూమ్,టాయిలెట్స్ వద్ద గల వసతులను స్వయంగా పరిశీలించారు.విద్యార్థినుల కోసం సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.స్టోర్ రూంలో నిల్వ ఉన్న బియ్యం,పప్పు దినుసులు,వంట నూనె తదితర సరుకుల నాణ్యతను పరిశీలించారు.విద్యార్థుల క్లాస్ రూమ్‌లను సందర్శించి విద్యార్థినులను పలుకరించారు. అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటోందా..? అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యాబోధన గురించి కూడా విద్యార్థినులను ఆరా తీశారు,చక్కగా చదువుకోవాలని హితవు పలికారు.విద్యను ఆయుధంగా మల్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.విద్యార్థి దశలో కష్టపడితే జీవితాంతం సుఖ పడవచ్చని, కుటుంబ తలరాతను మార్చగలిగే శక్తి విద్యకే ఉందని పేర్కొన్నారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని సమయం వృధా చేయకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని, సెల్ ఫోన్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.హాస్టల్ పరిసరాల్లో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించాలని ఆదేశించారు.అస్తవ్యస్థ పరిస్థితులు నెలకొని ఉంటే అనారోగ్యాలు ప్రబలడంతో పాటు విష పురుగులు సంచరించే ప్రమాదం ఉన్నందున తక్షణమే పరిసరాల శుభ్రత పై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కీచక టీచర్ ను సహకరించిన ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్.వైస్ ప్రిన్సిపల్ లను వెంటనే సస్పెండ్ చేయాలి

**లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్**

*మహబూబాబాద్ టౌన్ 19. ప్రభాత వార్త :*




మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రీజినల్ కోఆర్డినేటర్ ఆఫీసులో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ రవీందర్ ను కలిసి బయ్యారం నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేయాలని ఆర్ సి ఓ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి ఐదు ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో దాదాపుగా 2500 మంది విద్యార్థినీ విద్యార్థులను తమ తల్లిదండ్రులు చదువు చెప్పే గురువులపై ఎంతో నమ్మకంతో గురుకుల పాఠశాలలో పంపించడం జరుగుతుంది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా డైట్ చార్జీ మంచి పౌష్టికాహారం అందిస్తుంది మరియు ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు ఇస్తున్నారు. ఇలాంటి సందర్భంలో విద్యాబుద్ధులు నేర్పవలసిన గురువులు కీచకులుగా మారి అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఇట్టి విషయం గత రెండు నెలలు కావస్తున్నా కూడా పాఠశాల ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్ లు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఆ కీచక టీచర్కు మద్దతుగా నిలిచారు. దీంతో ఆగ్రహించిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ పోలీసు డిపార్ట్మెంట్ వారికి దరఖాస్తు చేసుకోగా విచారణ జరిపి జైలుకు పంపించడం జరిగింది. ఇటువంటి కీచక టీచర్కు సహకరించి, అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోని ప్రిన్సిపల్. వైస్ ప్రిన్సిపల్ లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, కేసముద్రం మండల అధ్యక్షుడు అజ్మీర బాలు నాయక్, మరిపెడ మండల అధ్యక్షుడు రవీందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి విగ్నేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

*తొర్రూరు జూలై 19 ప్రభాత వార్త*

తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డైరీ సైన్స్ 1, పొలిటికల్ సైన్సు 1, సెరికల్చర్ 1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ 1, జువాలజీ 1, ఆంగ్లము 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో ఓసి బీసీలకు 55!!, ఎస్సీ ఎస్టీలకు, 50!! మార్కులు కలిగి ఉండాలన్నారు. శీనిగి/వినిగి/ శ్రీ తోపాటు బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 22, 23 తేదీలలో సాయంత్రం 4:30 నిమిషాల లోపు కళాశాలలో అందించాలన్నారు. కళాశాల విద్యా కమిషనర్ నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు కళాశాల జూనియర్ అసిస్టెంట్ అమరేందర్ రెడ్డి ( ఫోన్ నెంబర్ 95421 10611 ) లో సంప్రదించాలన్నారు.

## అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన బులోరె వాహనం

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 19*

అదుపుతప్పి బులోరే వాహనం చెరువు కట్టమీద నుండి పంట పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మోటమర్రి శ్రీకాంత్ కిరాయి నిమిత్తం తొర్రూరు వైపువెళ్లి తన స్వగ్రామం ఇనుగుర్తి తిరిగి వస్తుండగా మండల కేంద్రానికి బంగారుకత్వ మూల మలుపు వద్ద అదుపుతప్పి పొలాల వైపు దూసుకు వెళ్ళిందని వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడగా స్థానికులు గమనించి 108 లో జిల్లాలోని ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు కాగా గత కొద్ది రోజుల కిందట ఇప్పుడు జరిగిన సంఘటన మూలమలుపు సమీపంలో కారు ప్రమాదం జరగగా ఆ కారు డ్రైవర్ కూడా స్వల్ప గాయాలతో బయటపడ్డాడని భారీ ప్రమాదం జరగక ముందే అధికారులు తక్షణమే ఈ మూలమలుపును ప్రమాదాలు జరుగు చోటు గా గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు గ్రామస్తులు కోరుతున్నారు.






## గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాపుని సన్మానించిన కాటారం కాంగ్రెస్ నాయకులు

*కాటారం, జూలై 19, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నియామకం ఐన తరువాత జిల్లా కేంద్రంలో కోట రాజబాపునీ కాటారం మండల కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానం చేసి, స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపినట్లు కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, సువిద్య స్కూల్ చైర్మన్ కోట్టే శ్రీశైలం, ఆత్మకూరి కుమార్ యాదవ్, కొండగొర్ల రాంనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదా ఆయిల్ పామ్ రైతు ను అభినందించిన కలెక్టర్

*మహబూబాబాద్, బ్యూరో, ప్రభాత వార్త,*

సాంప్రదాయ పంటలకు భిన్నంగా, మహబూబాద్ జిల్లా సిరోల్ మండలం గ్రామానికి చెందిన ప్రతాపని పుల్లయ్య తనుకున్న మొత్తం పది ఎకరాలు వ్యవసాయ భూమి లో 8 ఎకరాల విస్తీర్ణంలో పామ్ ఆయిల్ పంట సాగు చేసి రికార్డ్ స్థాయిలో మూడున్నర సంవత్సరాల్లోనే ఒక ఎకరానికి ఏడు టన్నులు చొప్పున మొత్తం యాభై ఆరు టన్నులు దిగుబడి సాధించి, శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ద్వారా రూ.8 లక్షలు చెక్ పొందినారు. సదరు రైతును అభినందిస్తూ, జిల్లాలో నీటి వసతి కలిగిన ప్రతి రైతు కూడా ఆయిల్ పామ్ పంట వైపు మొగ్గు చూపే విధం గా సకల చర్యలు చేపట్టాలని ఆయిల్ ఫెడ్, ఉద్యాన !! పట్టు మరియు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలిమార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు,ప్రత్యామ్నాయ పంటల సాగ గడప గడపకు ఆయిల్ పామ్ సాగు – ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం – నెలనెలా స్థిరమైన ఆదాయం – ఆయిల్ పామ్ తోనే సాధ్యం.ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు.మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీరా.శ్రీనివాస్ రావు, రైతులు, సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కల్తీ...కల్తీ.......

**కోల్‌బెల్ట్ ప్రాంతంలో కల్తీ తినుబండారాలు**

**విచ్చల విడిగా హోటల్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లు, రెస్టారెంట్‌లు**

**నిభందనలు బేఖాతరు...అడ్రస్ లేని ఫుడ్ సేఫ్టీ అధికారులు**

**అనారోగ్యంను కొని తెచ్చుకుంటున్న జనం**

*భూపాలపల్లి, జూలై19, ప్రభాతవార్త*

కోల్‌బెల్ట్ ప్రాంతమైన భూపాలపల్లి పట్టణంలో కల్తీ ఆహార విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. విచ్చల విడిగా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లు, రెస్టారెంట్‌లు, హోటల్లు, బేకరీలు, బిర్యాణి సెంటర్‌లు వెలిశాయి. నాణ్యత లేని నాసీ రకం ఆహార పదార్థాలు విక్రయిస్తూ యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు. అంతే కాకుండా ఆహార పదార్థాలలో రంగులు, క్రీం, రసాయన పదార్థాలు కలిపి తయారు చేయటం వలన అనారోగ్యంను డబ్బులతో కొని తెచ్చుకుంటున్నారు. నాణ్యత లేని, నాసీ రకం ఆహార పదార్థాలను నియంత్రించాల్సిన ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. జిల్లా కేంద్రంలో సంబందిత శాఖకు కార్యాలయం ఉన్నప్పటికి ఆ శాఖ అధికారి లేనందున వెలవెల బోతున్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు గతంలో ఇతర జిల్లాకు చెందిన అధికారికి ఇంచార్జ్‌గా బాధ్యతలు అప్పగించగా, సదరు అధికారి సైతం ఇంచార్జ్ బాద్యతల నుండి వైతొలగినట్లు తెలిసింది. ఫుడ్ సేఫ్టీ విభాగంకు చెందిన అధికారుల పర్యవేక్షణ కొరవడటం మూలంగా కల్తీ, నకిలీ ఆహార ఉత్పత్తుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

**విచ్చల విడిగా విక్రయ కేంద్రాల ఏర్పాటు** :జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సింగరేణి గనులు, చెల్పూర్ ధర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుతో ఈ పరిసర ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాలు చెందిన వారు ఉద్యోగ రీత్యా, వ్యాపార కోసం స్థిరపడ్డారు. వారి ఆహారపు అలవాట్లను సొమ్ము చేసుకోవటం కోసం భూపాలపల్లి, చెల్పూర్ వంటి ప్రాంతాల్లో కల్తీ ఆహార పదార్థాల విక్రయశాలలు ఏర్పాటు అయ్యాయి. బిర్యాణి పాయింట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లు, రెస్టారెంట్‌లు, హోటల్లు, బేకరీలు విచ్చల విడిగా వెలిసాయి. అధిక ధరలతో అమ్మకాలు చేయటంతో పాటు కల్తీమయం కావటంతో వినియోగదారులు రోగాల బారిన పడుతున్నారు. తినడానికి ఎంతో రుచిగా ఉండే విధంగా తయారు చేసిన ఆహార పదార్థాలు వ్యాధిగ్రస్తులను చేస్తున్నాయి. గ్యాస్టిక్ అల్సర్, కడుపునొప్పి తదితర రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. విచ్చల విడిగా ఏర్పాటు చేసిన ఈ వ్యాపారులు ఎటువంటి రశీదులు ఇవ్వకుండా తమకు నచ్చిన విధంగా రేట్లు చెప్పి దోచుకుంటున్నారు. క్రయ విక్రయాలపై ప్రభుత్వంకు ఎటువంటి రుసుము చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయంకు గండి కొడుతున్నారు.

**రసాయన పదార్థాల వినియోగం** :హోటల్స్‌లో తయారు చేసి అన్నంలో సోడ కలపటం, ఫాస్ట్ ఫుడ్ సెంటర్, బేకరీ, రెస్టారెంట్, బిర్యాణి పాయింట్లలో రసాయనిక పదార్థాలు వాడటం వలన నోటికి రుచిగా ఉన్నా, తిన్న వారికి తెలియకుండా రోగాలు రావటం జరుగుతుంది. రంగు, రుచి కోసం వాడిన సింథటిక్ ఫుడ్ కలర్స్‌తో తయారయ్యే వంట మసాలలు, కారం, టీ పోడి, స్వీట్లు, కేక్స్, బిస్కెట్లు, ఇలా ప్రతిదీ కల్తీ అవుతోంది. సహజసిద్ధంగా వాడే వస్తువులు వాడటం లేదు. గడువు తీరిన ముడి పదార్థాలను వినియోగించటం, మ్యానుఫాక్చర్, ఎక్స్‌పైరీ తేదీలను ముద్రించని తక్కువ ధరలతో కొనుగోలు వాడటం జరుగుతుంది. తినేవి ప్రాణాంతకమైనా ఆహార పదార్థాలు అని తెలియని ప్రజలకు డబ్బులు పెట్టి అనారోగ్యాన్ని కొంటున్నారు. డేంజరస్ కెమికల్స్‌ను వాడటం, ఇమ్యూన్ బూస్టర్ పౌడర్లు తయారు చేస్తున్నారు. ఈ రోజు మిగిలిన చికెన్, మటన్, ఇతర పదార్థాలను మరుసటి రోజు సైతం వాడి సొమ్ము చేసుకుంటున్నారు. నూనేలను సైతం అదే విధంగా వాడటం వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

**అడ్రస్ లేని ఫుడ్ సేఫ్టీ విభాగం** : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాల్లో ఇప్పటి వరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. గతంలో పనిచేసిన అధికారులు సంబందిత వ్యాపారుల నుండి నెలసరి మామూల్లు వసూలు చేసుకోవటం తప్ప చర్యలు తీసుకున్న రోజులు లేకుండా పోయాయి. బాహాటంగా విచ్చలవిడిగా ఆహార కల్తీ జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకపోవటం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆహార కల్తీ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# అంగన్‌వాడీలో అంతర్యుద్ధం

**లంచాల ఆరోపణలతో దద్దరిల్లుతున్న దమ్మపేట**

**వీధినపడి గౌరవాన్ని కోల్పోతున్నారు**

**ముడుపులివ్వని వారికి వేధింపులేనా**

**తాము నరకం చూస్తున్నామంటూ వర్కర్ల కన్నీళ్ళు**

**ఇదంతా కల్పితమని కొట్టిపారేసిన ఆ "హెడ్"**

**దమ్మపేట ఐసిడిఎస్‌లో క్రమశిక్షణ తప్పుతున్నదా**

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

ఆరోగ్యవంతమైన సమాజాన్నందించేందుకు పనిచేయాల్సిన దమ్మపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లోని ఓ "సర్కిల్" ఇప్పుడు వివాదాలబారిన పడుతున్నది. ఈ సెక్టార్ హెడ్‌కీ..టీచర్ల మధ్యన వర్గరాజకీయాలూ కక్షలూ కార్పణ్యాలూ తారాస్థాయికి చేరాయి. ఒకరిని చూస్తే మరొకరు కత్తులు నూరుకుంటున్నారు. బాధిత టీచర్లు కొందరు శనివారం ప్రభాతవార్త వద్ద తమగోడు చెప్పుకున్నారు. వారి ఆరోపణలు ఆవేదన చూస్తుంటే.,పరిస్థితి చేయిదాటిపోతున్నట్లే ఉంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణాలోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది.

**బాధిత టీచర్ల ఆరోపణలు ఇలా ఉన్నాయి**

ప్రభాతవార్తకు ఫిర్యాదుచేసిన కొందరు అంగన్‌వాడీ వర్కర్లు చెబుతున్న విషయాలు చూస్తే బాధకలుగుతుంది. తమనుంచి ఆ "హెడ్" ప్రతీ నెలా లంచాలు గుంజుతున్నారని, ఈవెంట్స్ నిమిత్తం జమ అయిన డబ్బునుంచి పెద్దమొత్తంలో వసూలు చేశారని ఆరోపించారు. ఈ విషయం బయటపడి తిరిగి ఆడబ్బుని వెనక్కి ఇచ్చేశారని, ఐతే అసలు గుట్టు బయటకు చెప్పిందెవరో తేల్చాలనే కోణందగ్గర సమస్య మొదలైందని వీళ్ళు వివరించారు. వేసవి శెలవుల ప్రయోజనాలనూ వదిలిపెట్టడంలేదని, ఇంటి అద్దెనుంచి ప్రతీ నెలా ఇవ్వాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికితోడు పప్పు, నూనె, ప్యాకెట్లుకూడా సమర్పించుకోవాలని గొల్లుమన్నారు. ఎవరైనా ఆయాలో వర్కర్లో తీవ్ర జబ్బుతో ఉన్నా వేధింపులు తప్పవని, కనీస కనికరం లేకుండా వేతనాల్లో కోతలు పెట్టేస్తారని అన్నారు. ప్రతీ ఉద్యోగికీ ఏదో ఒక కుటుంబ అవసరాలు ఉంటాయని, ఏదో సందర్భంలో డ్యూటీకి కాస్త అటుఇటుగా ఆలస్యంగా వస్తేచాలు ఇక వాళ్ళ అంతు చూసేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో చాకిరీ చేసే తమబోటి చిరుద్యోగులపై ఇలా ప్రతాపం చూపడం హేయమని, అనేక రిజిస్టర్లను తమ సొంత డబ్బుతో కొనుక్కుని మరీ సేవలు అందిస్తున్నామని వారు కన్నీళ్ళు పెట్టుకున్నారు. తక్షణం దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి సదరు హెడ్‌ని తక్షణం ఇక్కడినుంచి బదిలీ చేయాలని వీరు డిమాండ్ చేశారు.

ఈ ఆరోపణల్లో వాస్తవాలేంటో.,అసలేం జరిగిందో రెండవ వైపునుంచి కూడా తెలుసుకోవాల్సి ఉన్నందున, కేవలం ఒకరి ఆరోపణలనే పరిగణలోకి తీసుకోకూడదు కాబట్టి దమ్మపేట సిడిపిఓ హేమసత్యతో ఫోన్‌లో మాట్లాడేందుకు ప్రయత్నించగా ఆమె స్పందించలేదు.

ఐతే ఎవరైతే వర్కర్ల చేత ఆరోపణలు ఎదుర్కొంటున్నారో ఆ "హెడ్" మాత్రం దీన్ని తీవ్రంగా ఖండించారు. మామూళ్ళ వసూళ్ళు అనేది ఆధారం లేని ఆరోపణ అని, అంగన్‌వాడీ సెంటర్ల పనితీరును దార్లో పెట్టేందుకు తనవంతు చేస్తున్న ప్రయత్నాలు వారికి రుచించడంలేదని, అందుకనే కావాలని లేనిపోని అభాండాలు ఇలా వేస్తున్నారని నొచ్చుకున్నారు. చిన్న ఉద్యోగులనే మానవతాధృక్పథంతో తాను చాలా జాగ్రత్తగా విధులు నిర్వహిస్తుంటానని, ఎవరినీ ఎప్పుడూ బాధపెట్టలేదని, తానెలాంటి విచారణకైనా సిద్ధమన్నారు.

## తొర్రూరు వార్త

## అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం

**- రేడియో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, జూలై 17 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్న ఆలోచనతో, ప్రజలతో నేరుగా పరస్పర చర్య కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటలకు ఆల్ ఇండియా రేడియో కొత్తగూడెం కేంద్రం ద్వారా అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం అనే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలకు లైవ్ ఫోన్ కాల్‌ల ద్వారా కలెక్టర్‌తో నేరుగా మాట్లాడే అవకాశాన్ని కల్పించడంతో, వివిధ మండలాల నుంచి ఎన్నో ప్రశ్నలు, అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు . ప్రజలు ఆరోగ్యం, విద్య, గ్రామీణ రహదారులు, తాగునీటి సమస్యలు, రేషన్ కార్డుల జారీ, పెన్షన్ జాప్యం, వ్యవసాయ సవాళ్లు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి కీలక అంశాలను ప్రస్తావించారు.జిల్లా కలెక్టర్ ప్రతి అంశాన్ని ఆసక్తిగా వినడంతోపాటు, సమస్యలపై తక్షణ స్పందన ఇచ్చారు. కొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధించి సంబంధిత శాఖలకు తక్షణం సూచనలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి అభిప్రాయం ఎంతో విలువైనది. ప్రజల అభ్యర్థనలు, సమస్యలు పాలనకు మార్గదర్శకంగా పనిచేస్తాయి అన్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడే ఈ తరహా కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తాం అని తెలిపారు.అలాగే, వ్యవసాయం వ్యర్థం కాదని, అది జీవనాధారం అని కలెక్టర్ స్పష్టం చేశారు. యువత అందరూ ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా ఉన్న భూములను సద్వినియోగం చేసుకుంటూ ఆయిల్ ఫామ్, మునగ సాగు, చేపల పెంపకం వంటి ఆధునిక వ్యవసాయ మోడళ్ల ద్వారా యువత ఆర్థికంగా ఎదగాలి అన్నారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలన్నారు.జిల్లాలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలియజేస్తూ, ప్రతి పౌరుడు జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యుడిగా ముందుకు రావాలి అని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ హెడ్ కోలిపాక శంకర్ రావు,సిబ్బంది ప్రభాకర్, ఆనంద్,సుమన్,కోటేశ్వర రావు, కట్ట రామకృష్ణ,శ్రీనివాస్ మరియు మహిళా రేడియో జాకీలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇన్చార్జిగా ఎంపీ రఘురాంరెడ్డి

**- ఎంపీని సన్మానించిన కొత్వాల, కాంగ్రెస్ నాయకులు**

**పాల్వంచ టౌన్, జూలై 17 – ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం రాత్రి కొత్తగూడెంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం సందర్భంగా పాల్వంచ మండలానికి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురాంరెడ్డిని ఇన్చార్జిగా నియమితులైనందుకు శాలువా బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, సీనియర్ అడ్వకేట్ అయిత గంగాధర్, కాంగ్రెస్ నాయకులు దర్మసోత్ ఉపేందర్, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, వాసం మంగయ్య, వై వెంకటేశ్వర్లు, ప్రసాద్, అనిత, గిరిప్రసాద్, డిష్ నాగేశ్వరరావు, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, గిరిప్రసాద్,ఆవుల మధు తదితరులు పాల్గొన్నారు.

## జీవో 49 రద్దు చేయాలని తుడుం దెబ్బ పిలుపు

*కొత్తగూడ ఆగస్టు 19 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 49 రద్దు చేయాలనీ కృుమ్ర భీం జిల్లా లో ఉన్న ఆదివాసీలు అడవులను నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసీ గిరిజనులకు పెను శాపంగా మారిన 49 జీవో ను రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తున్న ఆదివాసీ సంఘాలు మహబూబాబాద్ జిల్లాలో ఉన్న ఏజెన్సీ మండలాలు కొత్తగూడ, గంగారం, గూడూరు, గార్ల, బయ్యారం, బంద్ కు పిలుపు నివ్వడం జరిగింది...నెంబర్ 49 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంఘాలు ఇచ్చిన పిలుపు. ఆదివాసీలు తమ హక్కుల కోసం, ముఖ్యంగా జీవో నెంబర్ 49 రద్దు కోసం తమ నిరసనను తెలియజేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాలలో ఉన్న ప్రజలందరూ కూడా వాణిజ్య వ్యాపారస్తులు ప్రైవేట్ ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు ఆదివాసి సంఘాల నాయకులు అందరూ



కూడా ముందుగా సమాచారం అందించి మండల్ డివిజన్ గ్రామస్థాయి నుంచి స్వచ్ఛందంగా బంద్ పాటించి ఆదివాసిలకు సహకరించాలని కోరుతున్నారు.కార్యక్రమం లో సిద్దబోయిన సంజీవ రాష్ట్ర నాయకులు తుడుం దెబ్బ,కుంజ నర్సింహ రావు తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్,ఈసం రామస్వామి ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు కొత్తగూడ, గట్టి రమేష్, సురేష్,గొంది నర్సింహ రావు, అయిల బోయిన లక్ష్మి ్మ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ జీవో 25 ను సవరించాలి



*కొత్తగూడ ఆగస్టు 19 ప్రభాత వార్త*

మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల.భాస్కర్ రోజున డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నెల్లూట్ల భాస్కర్గొ, కొత్తగూడ మండల శాఖ అధ్యక్షులు చాట్ల పొట్టయ్య ఆధ్వర్యంలో మండలంలోని ఎంపియుపిఎస్ కొత్తగూడ, జడ్పిహెచ్ఎస్. పొగుళ్లపల్లి ,ఎంపీపీ ఎస్. పొగుళ్లపల్లి ఎంపీపీ ఎస్. మొండ్రాయి గూడెం, యుపిఎస్. ఎంచగూడెం జడ్పీహెచ్ఎస్.ప్రుృ ఎంపీపీ ఎస్. ఓటాయి ఎంపియుపిఎస్ ,జంగవానిగూడెం ఎంపీపీ ఎస్. రంగాపురగూడెం ,ఎంపీపీ ఎస్ ఎదుల్లపల్లి ,జెడ్ పి పి ఎస్. ఎదుల్లపల్లి తదితర పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కొరకు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు నెల్లుట్ల .భాస్కర్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ జీవో నెంబర్ 25 ను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. డి టి ఎఫ్ ప్రతి ప్రాథమిక పాఠశాలలో 15 మంది చొప్పున, యుపిఎస్ లో 20 చొప్పున, జడ్పీహెచ్ఎస్ లో ప్రతి 30 మందికి ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. బకాయి పడ్డ జీపిఎఫ్, మెడికల్ తదితర పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలని, డీఏలను చెల్లించాలని, పిఆర్సి నివేదికను తెప్పించుకొని 50!! ఫిట్మెంటుతో పిఆర్సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో జరిగిన పనుల యొక్క పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మరియు జోనల్ కమిటీ కో కన్వీనర్ లక్కాకుల.రమేష్ మండల ప్రధాన కార్యదర్శి వాసం..ప్రభాకర్ మండల ఉపాధ్యక్షులు దుపటి సుధాకర్ ,జే. జుమ్మలాల్, కార్యదర్శులు సుమన్, బి.దశరథ్ కుమార్, యాప .బ్రహ్మయ్య బి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గొలుసు దొంగల అరెస్టు

### సిసి కెమెరాల సాయంతో పట్టివేత



*కేసముద్రం, జూలై 19, ప్రభాతవార్త*

మండలంలోని కల్వల గ్రామంలో ఓ వృద్ధ మహిళ మెడలో నుండి బంగారు గొలుసు దొంగిలించిన ఇద్దరు చైన్స్నాచర్స్ను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సదరు వివరాలను మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు విలేకరులకు వెల్లడించారు. కల్వల గ్రామానికి చెందిన బొడ్డు వెంకటమ్మ అనే వృద్ధ మహిళ రోడ్డు పక్కన పనిచేసుకుంటున్న క్రమంలో అక్కడికి స్కూటీ మీద వచ్చిన ఇద్దరు చైన్స్నాచర్స్ ఆమె మెడలోని బంగారు గొలుసు అపహరించుకొని పారిపోయారు. దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చుట్టుపక్కల ఉన్న సిసి కెమెరాల సాయంతో చైన్స్నాచర్స్‌ను గుర్తించి గాలింపు చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. ఐదు బృందాలుగా పోలీసులు మహబూబాబాద్, గూడూరు, నెల్లికుదురు మార్గాల్లో నిఘా పెట్టి గాలిస్తుండగా కోరుకొండపల్లి క్రాస్‌రోడ్డు వద్ద చైన్స్నాచర్స్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. వీరిని నెల్లికుదురు మండలం అనసలితండా శివారు తారాసింగ్‌బావి తండాకు చెందిన మౌర్య హేమంత్, మహబూబాబాద్ పాతబజార్ చేపల మార్కెట్ ప్రాంతానికి చెందిన రున్వాల్ వినోద్‌కుమార్‌లుగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వారి నుండి వారు దొంగిలించిన బంగారు గొలుసుతో పాటు వారు ఉపయోగించిన స్కూటీ, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సిసి కెమెరాలను ఉపయోగించడం వల్ల ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిని సులభంగా గుర్తించవచ్చని, ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ కోరారు. చైన్స్నాచర్లను పట్టుకునే వ్యవహారాన్ని పర్యవేక్షించిన రూరల్ సిఐ సర్వయ్య, సిసిఎస్ సిఐ హథిరాం, కేసముద్రం, నెల్లికుదురు ఎస్ఐలు మురళీధర్‌రాజు, సిసిఎస్ ఎస్ఐ తెహెర్‌బాబాలను జిల్లా ఎస్పీ అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు.

## అప్పరాజుపల్లి స్కూల్లో బోనాల ప్రదర్శన

*గూడూరు, జూలై 19, ప్రభాతవార్త*

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే ప్రధానమైన పండుగల్లో బోనాల ఉత్సవాల నిర్వహణ ఒకటి. ఆషాఢమాసం ప్రారంభం నుండి శ్రావణమాసం ముగింపు వరకు రాష్ట్ర రాజధానితో సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఈ బోనాల వేడుకలను ఘనంగా జరుపుకునే విషయం తెలిసిందే. ఈ సంవత్సరం కూడా ప్రస్తుతం హైదరాబాద్‌లో బోనాల పండుగ నిర్వహిస్తున్న క్రమంలో నగరమంతా బిజీగా మారిపోయింది. ఈనెల 21 బోనాల పండుగ పేరుతో రాష్ట్ర ప్రభుత్వ సెలవుదినం కూడా ఉంది. కాగా ఈ పండుగ ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించే క్రమంలో మండలంలోని అప్పరాజుపల్లి యుపిఎస్‌లో శనివారం బోనాల ఉత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయబృందం ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు.



## ఎస్ఎస్సి టాపర్స్‌కు సన్మానం

*కేసముద్రం, జూలై 19, ప్రభాతవార్త*

మండలంలోని విలేజ్ కేసముద్రం ఉన్నతపాఠశాలలో గత విద్యాసంవత్సరంలో ఎస్ఎస్సి టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈమేరకు శనివారం ఆ పాఠశాల వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో 1994-95 ఎస్ఎస్సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొని సందడి చేసారు. గత సంవత్సరం ఎస్ఎస్సిలో పాఠశాల టాపర్లుగా నిలిచిన గుండెల యశ్వంత్, గజ్జల రాంచరణ్, బానోతు శివకుమార్‌లను మెడల్స్, మెమెంటోలు, శాలువాలతో సత్కరించారు. నగదు పురస్కారాలు అందజేసారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విలేజ్ కేసముద్రం పాఠశాలలో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, పాఠశాలకు ఏ అవసరం వచ్చినా కూడా తాము అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం చీకటి వెంకటనారాయణ, పూర్వ విద్యార్థులు దీకొండ భాస్కర్, కదిర రవీందర్, మడిపల్లి కృష్ణమూర్తి, ఊటుకూరు రాజు, బాషబోయిన వెంకన్న, ఎండి సర్వర్, తుంపిల్ల వెంకన్న, కుమారస్వామి, వాగ్యలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## టిబి అంతం మనందరి పంతం

*గంగారం జూలై 19(ప్రభాతవార్త:*



కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గంగారం నందు ప్రధానమంత్రి టీబీ ముక్తభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు శనివారం నిర్వహించారు అనుమానితులను ఎక్సారే పరీక్షల నిమిత్తం గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి 102 , వాహనం ద్వారా తరలించారు క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారి నుండి తెమడ సేకరించి పరీక్షలు నిర్వహించారు ఈ క్యాంపులో భాగంగా బరువు తక్కువ ఉండి తరచు వ్యాధుల భరినపడే అంగన్వాడి పిల్లలను, వ్యాధి లక్షణములున్న పాఠశాల విద్యార్థులను స్థానిక వైద్యాధికారి మండల ప్రత్యూష పరీక్షి ంచారు. అదేవిధంగా క్షయవ్యాధి మందులు వాడుతున్నటువంటి 11 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు తన సొంత ఖర్చులతో పోషకాహార కిట్స్ అందజేశారు అనంతరం డా. ప్రత్యూష మాట్లాడుతూ టీబీ ని నయం చేయాలంటే క్రమం తప్పని మందులతో పాటుగా మంచి ఆహారం తీసుకుంటే త్వరగా తగ్గిపోతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష, డా.శ్రీకాంత్, లక్ష్మి ్మ స్టాఫ్ నర్స్, రమాదేవి ఎ ఎన్ ఎమ్, రాజు ల్యాబ్ టెక్నీషియన్, శ్రీరాములు, రాంబాబు, మోహన్, టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ భాస్కర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎహెచ్ఎస్‌ను సందర్శించిన డిడి

*గూడూరు, జూలై 19, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను డిడి దేశీరాం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించారు. ఈ ల్యాబ్‌ను విద్యార్థినులు ఉపయోగిస్తున్న తీరు గురించి ఉపాధ్యాయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎస్సిలో ఈ విద్యా సంవత్సరంలో కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. పాఠశాల ప్రాంగణంలోని వసతిగృహానికి చెందిన కిచెన్‌షెడ్, భోజనశాలను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రతి నిత్యం విద్యార్థినులతో యోగా చేయించాలని, ఎస్ఎస్సి విద్యార్థినులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఎహెచ్ఎస్‌లో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమ ముగింపు వేడుకలో డిడి పాల్గొని విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.

## బాల్య వివాహాలపై అవగాహన

*కేసముద్రం, జూలై 19, ప్రభాతవార్త*

మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ అడిషనల్ మెజిస్ట్రేట్ ఎ కృష్ణతేజ మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగించారు. ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్, ఆల్కహాల్ వంటి దురలవాట్లకు లోనుకావద్దని, చదువుపై శ్రద్ధచూపి మంచి మార్కులు సాధించాలని కోరారు. షీ టీమ్స్, డయల్ 100, బాల్యవివాహాల వల్ల నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిజెసి ప్రిన్సిపాల్ ఎండి అజీమ్, గురుకులం ప్రిన్సిపాల్ కె హర్షిత, ఎస్ఐలు మురళీధర్‌రాజు, నరేష్‌లు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలి

*చౌటుప్పల్, జూలై 19 ప్రభాతవార్త*

మహిళలు స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వాలంభన సాధించాలని మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి అన్నారు. వంద రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం 48వ రోజు పురపాలక సంఘం ఆవరణలో స్ట్రీట్ వెండర్స్ ఫుడ్ ఫెస్టివెల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటి వద్ద తయారు చేసిన అనేక రకాల తిను బండారాలు, తయారు చేసిన కుల వృత్తుల వస్తువులు, చేనేత వస్త్రాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన ప్రారంభించి తిలకించారు. నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి,

# పోగొట్టుకున్న 57మొబైల్స్ రికవరీ.. బాధితులకు అందజేత

**- సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**- సైబర్‌క్రైం పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**

**- వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లావ్యాప్తంగా పోగొట్టుకున్న మొబైల్స్‌ను రికవరీచేసి బాధితులకు అప్పగించినట్లు వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. శనివారం జనగామ ఎస్‌హెచ్ఓ పి.దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనగామ ఏసీపీ పండరిచేతన్ నితిన్ ఐపీఎస్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య లతో కలిసి జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ పోగొట్టుకున్న 57మొబైల్స్‌ను రికవరీ చేసి జనగామ జిల్లాలోని 12మండలాలకు చెందిన బాధితులకు అప్పగించారు. ఈసందర్భంగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా స్టేషన్ల వారీగా పోలీసులు స్వాధీన




పర్చుకున్న మొబైల్‌ఫోన్ల వివరాలు ఇలా ఉన్నాయి. జనగామలో 11మంది బాధితులకు వారి మొబైల్స్‌ను అందించగా నర్మెట-5గురు, బచ్చన్నపేట-5గురు, తరిగొప్పుల-2, స్టేషన్‌ఘన్‌పూర్-3, చిల్పూర్-3, రఘునాథపల్లి-3, లింగాలఘణపురం-3, వర్ధన్నపేట-3, రాయపర్తి-7, పాలకుర్తి-9, దేవరుప్పులకు చెందిన నలుగురు బాదితులకు వారి ఫోన్లను రికవరీచేసి అందించినట్లు తెలిపారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పొగొట్టుకున్నా లేదా మొబైల్ దొంగతనంగా ఎత్తుకొని పోయినా వెంటనే బాదితులు వారి ధైర్యాన్ని కోల్పోకుండా కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకవచ్చిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటీటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఐతే ఇందులో పూర్తి వివరాలు నమోదుచేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చునని తెలియచేశారు. ఒకవేల పోగొట్టుకున్న వ్యక్తులకు కంప్యూటర్ పరిజ్ఞానం లేనియెడల ప్రతీ పోలీస్‌స్టేషన్‌లో ఒక పోలీస్ అధికారిని ఈ సీఈఐఆర్ పోర్టల్‌కు బాధ్యతాధికారిగా నియమించినట్లు తెలిపారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి అతడిని సంప్రదిస్తే సీఈఐఆర్ పోర్టల్‌లో సమాచారం నిక్షిప్తంచేస్తారని తెలిపారు. తద్వారా పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. ముందుగా పోగొట్టుకున్నటువంటి ఫోన్‌లో ఉన్నటువంటి సిమ్‌ను ఆక్టివేట్ చేసుకోవాలని, అనంతరం మీసేవా సెంటర్‌లో మిస్సింగ్ ఆర్టికల్స్ కింద చలానా కట్టవలెనని తెలిపారు. అనంతరం పోర్టల్‌లో మొబైల్ ఐఎంఈఐ నంబర్లు ఎంటర్‌చేసి సూచించిన విధంగా దరఖాస్తు పూర్తిచేయాలన్నారు. ప్రతీ ఒక్కరు కూడా సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేగాకుండా ఎవరన్నా సెకండ్‌హ్యాండ్ ఫోన్ విక్రయిస్తే కొనుగోలు చేయవద్దని సూచించారు. అలాగే మొబైల్‌ఫోన్ లో పిల్లలు గేమ్స్ ఆడే సమయంలో సైబర్ క్రైం జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో



పోలీసులను సంప్రదించేందుకు వంద డయల్‌ను ఉపయోగించాలని తెలిపారు. కొత్తవ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వారి సమాచారం పోలీసులకు తెలియచేయాలన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలు పోలీసులకు అందచేయాలని సూచించారు. అనంతరం పోగొట్టుకున్న మొబైల్స్ రికవరీలో కృషిచేసిన జిల్లాలోని ఆయా పోలీస్‌స్టేషన్ల సిబ్బందిని డీసీపీ రాజమహేంద్రనాయక్ అభినందించారు. సమావేశంలో పాలకుర్తి సీఐ జానకిరాంరెడ్డి, వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజేశ్‌కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ

**డా.కడియం కావ్య**

*ప్రభాతవార్త సుబేదారి:*



నియోజకవర్గ రైల్వే సమస్యలపై కేంద్ర మంత్రికి వివరించిన ఎంపీ డా.కడియం కావ్యఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రితెలంగాణలోని కీలకమైన జంక్షన్ అయిన కాజీపేటలో రైల్వే కనెక్టివిటీ మరియు సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు కాజీపేట డివిజన్ మరియు రైల్వే తయారీ యూనిట్ పనులు వేగవంతం చేయాలని రైల్వే మంత్రిని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. శనివారం కాజీపేట జంక్షన్‌లో రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అధికారికంగా కలిశారు. నియోజకవర్గ పరిధిలోని రైల్వే సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరారు. పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రయాణికులకు రైల్వే మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు రైల్వే సమస్యలను పరిష్కరించడానికి త్వరిత చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి ఎంపీ సవివరంగా వినతి పత్రం అందజేశారు. కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్ ను త్వరగా పూర్తి చేయాలని మరియు భూమి కోల్పోయిన వారికి మరియు స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధిలో ప్రాధాన్యత ఇవ్వాలని రైల్వే మంత్రిని ఎంపీ కోరారు. వరంగల్ మరియు హైదరాబాద్ మధ్య పుష్‌పుల్ లోకల్ రైలును ప్రారంభించాలని మరియు రైలు నంబర్ 11303/11304 ను పునరుద్ధరించాలని, జనరల్ కోచ్‌లను పెంచాలని, కాజీపేట టౌన్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడం ద్వారా కాజీపేటలో అధికారిక స్టాప్‌ను అందించాలని ఎంపీ అభ్యర్థించారు. ఖిలా వరంగల్ లెవల్ క్రాసింగ్ 63తి వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి నుండి రోడ్ ఓవర్ బ్రిడ్జిని 350 మీటర్ల దూరంలో నిర్మించాలని ఆయా ప్రతిపాదనలను పునఃపరిశీలించాలని కోరారు. భూపాలపల్లిలో కొత్త రైల్వే స్టేషన్ మరియు వరంగల్, కాజీపేట, మరియు జమ్మికుంట లకు అనుసంధానించే రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని ఎంపీ కోరారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారి వినతి పట్ల కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ స్థానికులంగా స్పందించారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు.

# సమ్మక్క సారలమ్మ ఆలయ ఆధునీకరణ పనులపై మంత్రి సీతక్క సమీక్ష

*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*

మహా కుంభమేళాను తలపించే మేడారం సమ్మక్క సారమ్మ జాతర నిర్వహణ తేదీలు దగ్గర పడుతున్న కొద్ది భక్తుల సౌకర్యార్థం మేడారంఆధునికరణ పనులపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికిదేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, కమిషనర్ వెంకట్రావు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, గిరిజన సాంస్కృతిక శాఖ అధికారులు, ఆలయ పూజారులు, నిపుణులు హాజరయ్యారు. సమ్మక్క సారలమ్మ పూజారుల కోరిక మేరకు భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకున్న సంగతి పాఠకులకు తెలిసింది.ఆదివాసీ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ, సమ్మక్క సారలమ్మ ల తెగువ ఉట్టిపడేలా ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకున్నారు. సమ్మక్క సారలమ్మగద్దెల్లో ఎలాంటి మార్పులు చేయకుండా ఆలయ పరిసరాల్లో ఆధునీకరణ పనులు చేపట్టేందుకు ప్రణాళికల రూపొందిస్తున్నారు.పూజారుల విశ్రాంతి గదులు, అత్యవసర సేవలు, భద్రత, వైద్య సిబ్బంది, మీడియా కోసం అదనపు వసతులు కల్పించేలా ప్రతిపాదనలు చేశారు.



# వసతిగృహ సంక్షేమ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, జూలై 19 ప్రభాతవార్త :*

వసతి గృహాలలో విద్యార్థుల నమోదుసంఖ్య పెంచుతూ కొత్తగా చేరిన విద్యార్థులతో ఐకమత్యంగా మెలుగుతూ వారిని వసతి గృహానికి అలవాటయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలని, అదేవిధంగా విద్యతో పాటు క్రీడలపై ఆసక్తిని కల్పిస్తూ కొత్తగా చేరిన విద్యార్థుల పట్ల దృష్టి పెట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని యశ్వంతపూర్ గ్రామ పంచాయతీలోని పోస్ట్ మెట్రిక్ బీసీ హాస్టల్‌ను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి అధికారి రవీందర్‌తో కలిసి అదనపు కలెక్టర్



పింకేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు.వసతి గృహ నిర్వాహణ తీరును పర్యవేక్షించిన అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు.కొత్తగాచేరిన విద్యార్థులపై దృష్టిపెట్టి విద్యార్థులతో కలిసి పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారికి ఇష్టమైన ఆట వస్తువులను తెప్పించి ఆహ్లాద వాతావరణన్ని సృష్టించాలన్నారు.విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటూ వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతినెల వైద్య శిబిరం ఏర్పాటు చేయించాలన్నారు. వారికి ఆసక్తికరమైన పెయింటింగ్స్, సాంగ్స్, యోగ, మెడిటేషన్, ఎక్సర్‌సైజ్, సూర్య నమస్కారాలు వంటివి అలవాటు చేయాలన్నారు.వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా శానిటేషన్ చేపట్టి చెత్తను తొలగిస్తూ అహల్లాద కరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కొత్త మెనూ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులతో సమీక్షించాలన్నారు. వసతి గృహాలన్నింటిలోనూ సంబంధిత వైద్య పోలీస్ రెవెన్యూ పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు నోటీస్ బోర్డుపై ప్రదర్శింపచేయాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్, హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా పలివేల్పులలోని ప్రాథమిక పాఠశాలను, రెండో అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో కొత్తగా ఎంతమంది విద్యార్థులు చేరారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్ లను కలెక్టర్



తనిఖీ చేశారు. అదేవిధంగా రెండో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు ఏమేమి అందిస్తున్నారని వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణం పూర్తికావస్తున్న అంగన్వాడీ భవనం



**తరిగొప్పుల, జూలై 19 ప్రభాతవార్త :**
తరిగొప్పుల మండలకేంద్రంలోని కమ్మరిపేట ప్రభుత్వ పాఠశాల వద్ద నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడి భవనానికి శనివారం కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు పందుగ కనకయ్య ఆధ్వర్యంలో స్లాబ్ నిర్మాణం చేశారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి సమన్వయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జుల పోసిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎడెల్లి శ్రావణ్‌రెడ్డి, మండలజనరల్ సెక్రెటరీ పింగిలి ఇంద్రారెడ్డి, మండల కిసాన్‌సెల్ అధ్యక్షుడు కల్వరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర వెల్లి పోచయ్య, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు శెట్టి సదయ్య, మాజీ వార్డ్ నెంబర్ దామెర జోసెఫ్, దామెర తామస్,సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల నవీన్, మహేందర్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి



**బచ్చన్నపేట, జూలై 19 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలం సాల్వాపూర్ గ్రామంలో స్థానిక సంస్థల ఎలక్షన్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం మండల్ ఇంచార్జ్ గద్దల నర్సింగరావు మరియు పెద్ది రాజిరెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ కొమ్ము రాజు, జిల్లా నాయకులు ఇర్రి రమణా రెడ్డి కలిసి సాల్వాపూర్ గ్రామంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సాల్వాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కీసరి పోచయ్య సర్పంచ్ కిసర లక్ష్మిబగులు, ఎంపీటీసీ గూడెపు లత్‌శ్రీ తిరుపతి గౌడ్, సీనియర్ నాయకులు బత్తిని భిక్షపతి మిద్దెల శ్రీధర్ గౌడ్ తన్నీర్ వెంకటేష్ యాదగిరి రామచంద్రం కుమార్ భాను కొండయ్య కిష్టయ్య నర్సింలు నాగభూషణ్ సంతోష్ ఎల్లయ్య పాల్గొన్నారు

## తల్లాడలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



**తల్లాడ, జులై 19, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రమైన తల్లాడలో శనివారం కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రజల మద్దతు పొందుతున్న రేవంత్ రెడ్డి పై కేటీఆర్ వ్యాఖ్యలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంలో అనేక బృహత్తర పథకాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, గుర్రం శ్రీనివాసరావు, గోవిందు శ్రీను, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, గణేశుల రవి, కృష్ణారావు, వారాల అజయ్, జమాల్, భూక్యా అంజయ్య, గంటల వెంకటాచారి, మొక్కా బసవయ్య, అమర్లపూడి చింటు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశాలను సద్వినియోగం చేసుకోగలరు



**తరిగొప్పుల, జూలై 19 ప్రభాతవార్త :**
తరిగొప్పుల మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం ఒక ప్రకటనలో పాఠశాల స్పెషల్ అధికారి సునీత పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ఫార్మా టెక్నాలజీ గ్రూపులలో ప్రవేశాల కొరకు స్పాట్ అడ్మిషన్లు సోమవారం రోజు జరుగుతున్నాయని, ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9346704232 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని అన్నారు.

## మోసాల కాంగ్రెస్‌ను నిలదీయండి



**నర్మెట, జూలై 19 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ ఎన్నికల హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను నిలదీయాలని ప్రజల్లో ఎండగట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరవేయాలని క్లస్టర్ ఇంచార్జ్ బాల్దె సిద్ధిలింగం, రాష్ట్ర నాయకులు ఇమ్మడి శ్రీనివాసరెడ్డి, మండలశాఖ అధ్యక్షులు చింతకింది సురేష్ అన్నారు. మండలకేంద్రంతో పాటు వెల్దండలో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో వారు గెలుపుకోసం దిశా నిర్దేశం చేశారు. టిఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ అమలుకాని హామీలను కాంగ్రెస్ నాయకులతో నిలదీయాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ జెడ్పి కో ఆప్షన్ ఎండి గౌస్, సర్పంచులు వెంకట రమణారెడ్డి, కమలాకర్ రెడ్డి, నాయకులు వంగ ప్రణీతరెడ్డి, ప్రజ్ఞాపురం అంజయ్య, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి



**నర్మెట, జూలై 19 ప్రభాతవార్త :**
రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని, అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ని గెలిపించి విజయ దుందుభి మోగించాలని పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ అన్నారు. గండిరామవరంలో శనివారం ఏర్పాటు చేసిన నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రతి ఒక్కరికి వివరించి కాంగ్రెస్ గెలుపుకు బాటలు వేయాలని సూచించారు. ఎవరికి టికెట్లు దక్కిన సమన్వయంతో అందరూ కలిసి పనిచేయాలని, పార్టీ గెలుపే ప్రధానంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికులను దూసుకెళ్లాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గద్దల రవి, నాయకులు భూక్యా జయరాం, చెవుల పరశురాములు, వంగ భూపాల్‌రెడ్డి, ప్రజ్ఞాపురం శ్రీధర్, గొల్లపల్లి బాలచందర్, కూకట్ల చంద్రమోళి, ఆంగోతరవి, వాడపల్లి రాజు, బుర్ర రాజు, గద్దల సుదర్శన్, తప్పుడు రమేష్ చెవులకుమార్, చెవుల రాజు, గద్దెల యాకూబ్, గద్దల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా ఉన్న దారికి మరమ్మత్తులు

**తల్లాడ, జులై 19, ప్రభాతవార్త**
మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో గూడూరు రోడ్ నుండి వాగులోకి వెళ్ళే దారిలో బాగా చెత్త, కంప బాగా పెరిగి కనీసం నడవడానికి కూడా దారి లేకుండా రైతులు వెళ్ళటానికి, బట్టలు ఉతకడానికి వెళ్ళే వారికి బాగా ఇబ్బంది అవుతున్న తరుణంలో గ్రామ పెద్ద కళ్యాణపు వెంకటయ్య దృష్టికి పోవడంతో శనివారం పది ట్రక్కుల మట్టి తోలించి, ట్రాక్టర్‌ను పిలిపించి సమస్యను వెంటనే పరిష్కరించారు. గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, కపీర్, వీరభద్రం పాల్గొన్నారు.

## చెరువులకు నీరందించేందుకు సర్వే



**తరిగొప్పుల జూలై 19 ప్రభాతవార్త :**
దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని నర్సాపూర్ గ్రామంలోని ఊరకుంటను గోదావరి జలాలతో నింపేందుకు ఇరిగేషన్ అధికారులు శనివారం సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిఈ శ్రీకాంత్ మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-2 పనులలో భాగంగా మల్లన్న గండి రిజర్వాయర్ నుంచి బొత్తలపర్రె మినీ రిజర్వాయర్ వరకు చేపడుతున్న పైప్లైన్ ద్వారా ఊరకుంటను గోదావరి జలాలతో నింపాలన్న గ్రామస్తుల విజ్ఞప్తుల మేరకు సర్వే ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు ఆయకట్ట రైతులు మాట్లాడుతూ తమ విజ్ఞప్తుల మేరకు వెంటనే పనులు ప్రారంభమయ్యేలా అధికారులను ఆదేశించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అర్జుల సుధాకర్ రెడ్డి, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ తుపాకుల సంపత్, తుపాకుల సత్తయ్య, మాజీ సర్పంచ్ చిక్కొండ పోశయ్య, ఇరిగేషన్ ఏఈ కమలాకర్, ఈ ఈ ప్రవీణ్ కుమార్, ఏజెన్సీ ఇంజినీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో గోరింటాకు సంబురం



**నర్మెట, జూలై 19 ప్రభాతవార్త :**
నర్మెట మండలంలోని హనుమంతపురం పాఠశాలలో ఆషాడమాసం పురస్కరించుకొని విద్యార్థులు గోరింటాకు పండుగను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గోరింటాకు సేకరించిన విద్యార్థులు సాంప్రదాయబద్ధంగా రోటిలోవేసి ముద్దగా నూరి తెలుగువారి సంస్కృతికి అద్దంపడుతూ ఉపాధ్యాయులు చిన్నారుల చేతులకు మైదాకును పెట్టి అందంగా తయారు చేశారు. గోరింటాకులు చేతుల అను కాపాడటమే గాక యాంటీబయాటిక్‌గా పనిచేస్తూ కడుపులోకి వెళ్లిన జీర్ణ ప్రక్రియ మెరుగుపరుస్తుందని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దూడల రమేష్, పద్మావతి, మమత, సంధ్య, ఆయాలు ఐలమ్మ, స్వప్న, అనిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల విరాళం

**నర్మెట, జూలై 19 ప్రభాతవార్త :**



నర్మెట మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయ సహకార పొదుపు సంఘం నర్మెట ఉపాధ్యాయులు రూ.ఏడువేలు శనివారం హెచ్‌ఎం నీలం వేణుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి తాము విరోధికంగా తోడ్పాటు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పాతూరి ఆంజనేయులు, వెలిగొండ రవి, బత్తుల నరేంద్ర, ఆనందాసు రాధాకృష్ణ, అంబదాసు, వెంకటయ్య పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల లోపే ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలి

*జులై 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం హన్మకొండలోని, ములుగు రోడ్, ముస్లిం కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి డెమొక్రటిక్ టీచర్స్ ఫ్రంట్ (డి టి ఎఫ్) రాష్ట్ర నాయకులు ఓం బ్రహ్మం అధ్యక్షత వహించగా... భారత్ బచావో జాతీయ నాయకులు వెంగల్ రెడ్డి, రామ్ బ్రహ్మం, శాంతి సంఘం అనీక్ సిద్ధికి, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామ్మూర్తి తదితరులు వక్తలుగా ప్రసంగించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో పొందుపర్చిన ఉద్యమకారుల సంక్షేమాన్ని వెంటనే ప్రకటించి, కమీషన్ ను స్థానిక ఎన్నికల లోపే వేయాలని కాంగ్రెస్ పార్టీ ని డిమాండ్ చేసారు. అలాగే తెలంగాణ ఉద్యమకారుల సంఘాలు అన్నీ ఐక్య సంఘటనగా ఏర్పడి మద్దతు తెలిపినందుకు ఆకాంక్షల వేదిక హర్షం తెలిపింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ సంఘాల ఆకాంక్షల వేదికగా ముప్పై మందితో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నుకోబడింది... రాష్ట్ర కమిటీ...రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమార స్వామి, ఉపాధ్యక్షులు స్వర్గం మల్లయ్య, ఉపాధ్యక్షులు బాబా ఖాదర్ అలీ, ప్రధాన కార్యదర్శులు మద్దెల రవీందర్ రావు, పరికి పళ్ళ ఎల్లన్న గౌడ్, కృష్ణ కుమార్ యాదవ్, సూదమల్ల అశోక్, అరూరి పూలక్క, కోశాధికారి కుదురుపాక ఉదయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కత్తుల సుధాకర్, కరుణాకర్ రెడ్డి, కొండల్ రావు, దశరథం, ప్రచార కార్యదర్శులు గా ఎం.ఎస్.రావు, కేడల ప్రసాద్, ధన లక్షీ ్మ, ఎల్నగదుల మల్లేష్, కత్తి సంపత్, కార్య వర్గ సభ్యులుగా గడ్డం శరత్, బందేల సదానందం, సయ్యద్ గౌస్, ధర్మరపు కృష్ణ మూర్తి, పులి గిల్ల యాకయ్య, రాఘవులు, ఐతం నగేష్, రాజు, లకవత్ దశరథ్, చెన్న రామ్మూర్తి, వినోద, నార్లగిరి కుమార్, కోల గోపాల్ రాష్ట్ర కమిటీ గా ఎన్నుకోబడ్డారు.

# రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను సందర్శించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని



*ప్రభాతవార్త సుబేదారి:*

!! సమాచార సాంకేతిక శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ మరియు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి ఈరోజు అనగా జూలై 19, 2025న కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను సందర్శించారు. దక్షి ణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ; సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ భరతేష్ కుమార్ జైన్; దక్షి ణ మధ్య రైల్వే ప్రధాన విభాగాల అధిపతులు మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా శ్రీ అశ్విని వైష్ణవ్ మీడియా ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ కాజీపేటలోని మెగా రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ దాదాపు రూ. 521 కోట్లతో అత్యాధునిక స్టేట్ ఆఫ్ ఆర్ట్ సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కు సంబందించిన నిర్మాణ పనులు ఈ సంవత్సరం డిసెంబర్ 2025 నాటికి పూర్తవుతాయని మరియు మొత్తం ప్రాజెక్ట్ 2026 చివరి నాటికి పూర్తవుతుందని ఆయన తెలియజేశారు. గౌరవ కేంద్ర మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ఈ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ అధిక సామర్థ్యాన్ని కలిగి ఉందని, కోచ్‌లు, ఇంజిన్లు మరియు మెట్రో రైళ్లను తయారు చేయడానికి అనువైన విధంగా రూపొందించబడిందని మరియు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో పనుల పురోగతి పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. భారతదేశం త్వరలో భారీ రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ మరియు రైల్వే ఉత్పత్తి ఎగుమతి దేశంగా మారుతుందని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చినందుకు గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు గౌరవ కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కాజీపేటలో త్వరలో ప్రారంభం కానున్న రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. కోచ్‌లను మాత్రమే కాకుండా ఇంజిన్లను కూడా తయారు చేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 3,000 మందికి ప్రత్యక్షంగా మరియు మరికొంత మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేస్తున్నామని, వీటిలో వరంగల్ అమృత్ స్టేషన్‌తో సహా 3 స్టేషన్లను ఇటీవల గౌరవ ప్రధానమంత్రి ప్రారంభించారని తెలిపారు. ప్రధానమంత్రి మరియు రైల్వే మంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని రైల్వే మౌలిక సదుపాయాలు అపూర్వమైన అభివృద్ధిని చూస్తున్నాయని గౌరవ కేంద్ర మంత్రి పేర్కొన్నారు, అది వందే భారత్ రైళ్లు, విద్యుదీకరణ, కొత్త రైళ్లు, అమృత్ భారత్ స్టేషన్ పథకంలో నిర్మించ బడుతున్న స్టేషన్లు మొదలైనవి కావచ్చు. అంతకుముందు, గౌరవ కేంద్ర మంత్రులు రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. వారు ప్రాజెక్ట్ పురోగతిని సమీక్షి ంచారు మరియు నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను పరిశీలించారు.

# అభివృద్ధి పథకాలే బిజెపికి శ్రీరామరక్ష

*సూర్యాపేట టౌన్, జూలై 19, ప్రభాతవార్త*

;దేశాన్ని అగ్ర స్థానంలో నిలిపేందుకు కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ అవలంబిస్తున్న విధి విధానాలు, ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు బిజెపికి శ్రీరామ రక్ష అని ఎమ్మెల్సీ చిన్నామైల్ అంజిరెడ్డి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల వర్క్‌షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆయుష్మాన్ భారత్, ఉజ్వల యోజన, ఆవాస్ యోజన, హర్ ఘర్ జల్ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రజల మద్దతు పొందాలని సూచించారు. జిల్లాలో మరిన్ని పంచాయతీలు, ఎంపిటీసి, జడ్‌పిటీసిలు గెలుపొందేందుకు బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ఎన్నికల నిర్వహణ, ఓటర్ల విశ్లేషణ, ప్రచార వ్యూహాలు, బూత్ స్థాయి సమన్వయం, సోషల్ మీడియా వినియోగం వంటి అంశాలపై సుదీర్ఘంగా



చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా ప్రభారీ గోలి మధుసూదన్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి, జిల్లా కన్వీనర్ కడియం రామచంద్రయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బా బాగ్యారెడ్డి, .జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు ధారావత్ సంతోష్ నాయక్, చలమల నరసింహ, కుక్కడపు వెంకటేశ్వర్లు, జిల్లాలోని రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల కమిట్‌మెంట్‌తో పని చేయాలి

## రిజర్వాయర్ పనులను తనిఖీ చేసిన కోమటిరెడ్డి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 19*

బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్‌లో పూర్తి నీటిమట్టాన్ని నింపేలా చూడడంతో పాటు లెఫ్ట్,రైట్,మెయిన్ కెనాల్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రభుత్వం అనుకున్న విధంగా త్రాగు , సాగు నీరందించాలని అధికారులను ఆదేశించారు రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. శనివారం ఆయన బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులకు రిజర్వాయర్ నింపడానికి స్పష్టమైన సూచనలు చేసి పలు ఆదేశాలనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలపల్లి చెరువును 10 రోజుల్లో నింపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫీడర్ చానల్ తవ్వకాలకు తక్షణమే ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని సూచించారు. భూసేకరణ పరిహారం రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ఆర్డీవో,అడిషనల్ కలెక్టర్‌లకు ఫోన్‌లో ఆదేశాలిచ్చారు. ఇప్పటివరకు 15,000 ఎకరాలకు సాగునీరు అందించడానికి ఏర్పాట్లైనాయని,లక్ష ఎకరాల లక్ష్యం సాధించడమే ధృఢ సంకల్పంగా పని చేస్తున్నామని అన్నారు. ప్రణాళికాబద్ధంగా పని చేస్తూ సకాలంలో పనులు పూర్తి చేసిన సందర్భంగా ఇరిగేషన్ అధికారులను ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ రైతుల పట్ల కమిట్మెంట్ తో పనిచేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, బండ సాగర్ రెడ్డి,దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వడ్డె భూపాల్ రెడ్డి,పాశం శ్రీనివాస్ రెడ్డి సత్యనారాయణ,స్థానిక నాయ కులు,క ార్యకర్తలు ,గ్రామస్థులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

*శాయంపేట, జులై 19,(ప్రభాతవార్త)*



శాయంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో సీనియర్ క్లర్క్ గా పనిచేస్తున్న బొమ్మకంటి నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో శనివారం నాగరాజు స్వగ్రామం గట్లాకానిపర్తిలో దశ దిన ఖర్మ కార్యక్రమంలో తోటి చిన్ననాటి స్నేహితులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. అనంతరం నాగరాజు కూతురు మాన్విక కు 16,500 రూ,, చెక్కును ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి రాజేందర్,నాగరాజు కుసుమ మురళి, కక్కెర్ల భరత్, తంగళ్ళపెల్లి సంతోష్, పెద్దపెల్లి సురేందర్, తిరుపతి, భూపాల్, రాజ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 19*



మండలంలోని నెమ్మాని గ్రావ ూనికి చెందిన అలుగుబెల్లి ఉపేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నార్కట్పల్లి పట్టణంలో నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథలకు అభా గ్యులకు నిత్యంత చేస్తున్న అన్నదానం కార్యక్రమంలో భాగంగా ఉపేందర్ రెడ్డి అభిమానుడు పర్వతం వేణు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ ఉపేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ,అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. కార్యక్రమంలో నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ధైద నాగరాజు, మిరియాల సైదులు,వినయ్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# చిరకాల కలను నెవేర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 19*

ఆ గ్రామ రైతుల చిరకాల నెరవేర్చిన నకిరేకల్ శాసన సభ్యులు వుముల వీరేశంకు రైతులు, గ్రామ ప్రజలు జయ జయ ధ్వానాలు చేస్తూ కృతజ్ఞతలు తెలుపు్రతున్నారు. చాలా కాలంగా భూగర్భ జలాలు ఎండిపోవడం, కరువు కాలంలో నీరు లేక నిమ్మ తోటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు మండలంలోని గోపలాయిపల్లి గ్రామ రైతులు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు గ్రామ రైతులు, ప్రజలు తమ గ్రామంలో నెలకొన్న నీటి కరువు పరిస్థితిని వివరించి ఉదయ సముద్రం ప్రాజెక్టు కాలువను తమ ఊరి నుండి వెళ్ళే మార్గంలో చెరువులో కలిసే విధంగా చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో సంప్రదించి వెంటనే పనులు ప్రారంభింపజేసి ఊర్లో ఉన్న కుంటలోకి కాలువలు తొలగించి బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు నీటిని గోపలాయపల్లి వాసులకు అందజేసే పనులను పూర్తిచేసి రైతుల కలను నెరవేర్చినందుకు గ్రామమంతా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యేను కలిసి పరిస్థితిని వివరించిన యువ నాయకులు మచ్చ వేణు,కాంగ్రేస్ పార్టీ గ్రామ శాఖ బెల్లి గణేష్,గ్రామ రైతులు, పెద్దలు,యువజన సంఘం నాయకులు అడగ్గానే సమస్యలను పరిష్కరించేసి భూగర్భజలాలు పెరగడంతో పాటు వ్యవసాయ అవసరాలు తీర్చేందుకు తోడ్పడిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకు కృతజ్ఞతలు తెలిపారు.